## ఆత్మ రక్షణకు కరాటే అవసరం : అసెంబ్లీ స్పీకర్



**వికారాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** ఆత్మ రక్షణక కరాటే ఎంతో అవసరమని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. ఆదివారం వికారాబాద్ పట్టణంలోని క్లబ్ పంక్షన్ హాల్లో 6వ నేషనల్ ఓపెన్ కరాటే, కుంగ్ ఫు చాంపియన్ షిప్-2025 పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో అనేక మంది విద్యా ర్థులు పాల్గొని వారి ప్రతిభ కనబరిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసా ద్‌కుమార్ హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్‌లు ఖాజా పాష, దుద్యాల విజయ్, తదితరులు పాల్గొన్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

# వార్త

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి.. మరొకరికి గాయాలు

**శామీర్‌పేట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త**

కేశవరం గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందగ, మరో ఇద్దరికి తీవ్రగాయాలు అయినట్లు పోలీసులు తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని మూడు చింతలపల్లి మండలం కేశవరం గ్రామ సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. శామీర్‌పేట పోలీసుల కథనం ప్రకారం కేశవరం గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు బన్నీ, మధు, మణిదీప్‌లు పల్సర్ ద్విచక్ర వాహనంపై మూడుచింతలపల్లి నుంచి కేశవరం గ్రామం వైపునకు వస్తుండగ కేశవరం బంగారు గుట్ట మూలమలుపు వద్ద బైక్ అదుపు తప్పి కిందపడటం, లేదా ఇతర కారణాల వల్లగాని ప్రమాదం జరిగినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో బన్నీ (19) మృతిచెందినట్లు తెలిపారు. ఆయన వెంట ఈ బైక్‌పై ఉన్న మధుకు, మణిదీప్‌లకు తీవ్రగాయాలు అయినట్లు తెలిపారు. వెంటనే ఆ ఇద్దరిని చికిత్స నిమిత్తం ఆర్‌విఎం హాస్పిటల్‌కు తరలించినట్లు వారు చికిత్స పొందుతున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.





మాట్లాడుతున్న జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్‌రెడ్డి

## కొడంగల్ ఎత్తిపోతలను పదేండ్లు పట్టించుకోలేదు

### జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్‌రెడ్డి

**బొంరాస్‌పేట్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండల కేంద్రంలోని కాంగ్రెస్‌పార్టీ కార్యలయంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్‌రెడ్డి, పార్టీ నాయకులతో కలిసి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో అయన మాట్లాడుతూ శనివారం కుల్కచర్ల మండలంలో అంబేద్కర్ విగ్రహ అవిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రి కేటీఆర్ తాను కొడంగల్‌కు వస్తాను అన్నారని కొడంగల్ నియోజకవర్గంకు వచ్చేముందు ఇక్కడ దత్తత తీసుకొని చేసిన అభివృద్ధిని వివరాలు చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవం త్‌రెడ్డి అధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులను అడ్డుకునేందుకే కేటీఆర్ ఇక్కడికి వస్తానంటున్నరని అన్నారు. పది సంవత్సరాల పాటు పాలించిన మీరు కొడంగల్ నియోజకవర్గంలోని నారాయణపేట్-కొడంగల్ ఎత్తిపోతల పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు ద్వార సాగునీరు అందించకుండా నిర్లక్ష్యం చేసి ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. ఇక్కడి యువతకు ఉపాధి కల్పిం చేందుకు పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు సీఎం ప్రయత్నిస్తుంటే దానిని అడ్డుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. కొడంగల్‌ను దత్తత తీసుకున్న పది సంవత్సరాలు జరిగిన అభివృద్ధి, సీఎం అధ్వర్యంలో ఒక్క సం వత్సరంలోనే జరుగుతున్న అభివృద్ధి పనులపై చర్చకు సిద్ధం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నిర్సిములుగౌడ్, పిఏసీఎస్ చైర్మన్ జయ కృష్ణ, కాంగ్రెస్‌పార్టీ నాయకులు రాంరెడ్డి, డైరేక్టర్ మల్లేష్, నర్సి మనాయుడు, తదితరులు పాల్గోన్నారు.

## గద్దర్‌పై బండి అనుచిత వ్యాఖ్యలు సరికాదు



అంబేద్కర్‌కు నివాళులు అర్పించి మాట్లాడుతున్న దాసు, దశరథ్, రాజేశ్, అరుణ్‌కుమార్

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** ప్రజాయుద్ధనౌఖ స్వర్గీయ గద్దర్‌పై కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్ చేసిన అనుచిత వ్యాఖ్యలు సరికాదని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మేకల దాసు, సభ్యులు యజ్జల రాజేశ్, దశరథ్‌లు అన్నారు. ఘట్‌కేసర్ పట్టణంలో ఆదివారం ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లడానికి 199వ వారం నిత్యపూలమాళ కార్యక్రమం నిర్వహించారు. పీబీఐ మేడ్చల్ జిల్లా కన్వీనర్ ఎం.అరుణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో యజ్జల రాజేశ్, దశరథ్‌లు విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా భారత రాజ్యాంగ పీఠిక పుస్తకాన్ని ప్రదర్శించి అందరూ ప్రమాణం చేశారు. ప్రజాయుద్ధనౌఖ గద్దర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాళ వేసి నివాళులు అర్పించి అరుణ్‌కుమార్ గద్దర్ జీవిత చరిత్రను తెలియజేశారు. తెలంగాణ ఉద్యమంలో తన పాటలతో ప్రజానీకాన్ని చైతన్యం చేసి, ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గద్దర్‌పై కేంద్ర మంతి బండి సంజయ్ గద్దర్ హంతకుడు, నక్సల్ అంటూ వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం ప్రధానకార్యదర్శి ఇరిటం శ్రీనివాస్, నాయకులు నర్సింగ్‌రావు, సత్యం, గోపాల్, గణేశ్, జానీ, జయంత్, అంజనేయులు, శ్రీను, వై.ఎంకటేశ్వర్లు, .కృష్ణంరాజు, విష్ణు, సచిన్, ప్రవీణ్, అఖిల్, యాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు ప్రదానం





విజేతలకు విన్నర్ కప్పును అందజేస్తున్న కొమ్ము కృష్ణ తదితరులు.

**నందిగామ ఫిబ్రవరి 2 ప్రభాతవార్త** నందిగామ మండలంలో గత 15 రోజులుగా మాజీ ఎంపీటీసీ కొమ్ము కృష్ణ ఆర్థిక సహకారంతో నిర్వహించిన ఎన్ పి ఎల్ 8 క్రికెట్ టోర్నమెంట్ లో ముంబై ఇండియన్స్ విజేతగా నిలిచింది. ఆదివారం విక్టరీ ప్లే గ్రౌండ్లో ముంబై ఇండియన్స్ రాయల్ చాలెంజ్ బెంగళూరు క్రికెట్ జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ హోరాహోరీగా సాగి విన్నర్ కప్ ను కెప్టెన్ ప్రవీణ్ కుమార్ రెడ్డి కైవాసం చేసుకోవడంతోపాటు రూ.30 వేలు ప్రైజ్ మనీని దక్కించుకున్నారు. రన్నర్ గా నిలిచిన బెంగళూరు జట్టు రన్నర్ కప్ తో పాటు రూ.20 వేలు ప్రైజ్ మనీని ఆ జట్టు కెప్టెన్ కర్ణాకర్ రెడ్డి దక్కించుకున్నారు. హట్టహాసంగా సాగిన ఈ వేడుకల్లో మాజీ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డిలు మాట్లాడుతూ నందిగామ మండల కేంద్రంలో క్రీడా మైదానం కోసం షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దృష్టికి తీసుకెళ్లి తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దార లింగం, ఏఎంసీ డైరెక్టర్ చాకలి నరసింహులు, కుందారం వెంకటరెడ్డి, ప్రభయ్య, బి జంగయ్య గౌడ్, చించోటి కృష్ణ గౌడ్, బొమ్మగల నర్సింలు, ఏకుల అంజయ్య, కేశమోని అంజయ్య, శివగల్ల సుమన్, జాంగారి రాములు, గంగిశెట్టి శ్రీశైలం, అంజి యాదవ్, క్రీడాకారులు మైపాల్ రెడ్డి, ధార శీను, మనోజ్ రెడ్డి, రాకేష్ రెడ్డి, కరీంచిచ్చా, సాయిరాం, విక్టరీ క్లబ్ బి కృష్ణ, చంద్రశేఖర్ రెడ్డి, బి లింగం గౌడ్, సార రవికుమార్ గౌడ్ ,శ్రీహరి గౌడ్ తదితరులు ఉన్నారు.

# కేంద్ర బడ్జెట్‌పై నిరసనల సెగ

### ప్రముఖుల అభిప్రాయాలు, ఖండనలు



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, ఫిబ్రవరి 2 :** ఇంతన్నారు.. అంతన్నారు.. అంతలోనే ముంచేశారు.. బడ్జెట్ పేరిట తెలంగాణ ప్రజల చెవిలో కమలం పూలు పెట్టారు.. ఇదేం తీరు.. ఈ ప్రభుత్వాలు ఉంటేనే బడ్జెట్ ఇస్తారా.. మీరు అధికారంలో ఉంటేనే అన్నీ చేస్తారా.. దీనికి కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తెగ మాట్లాడితే ఎంపీ డీకే అరుణ సమాధానం చెప్పాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విరుచుకుపడ్డారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పలుమార్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులను కలిసి విజ్ఞప్తులు చేసినప్పటికీ వాటిని తుంగలో తొక్కి బడ్జెట్‌లో తీరని అన్యాయం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ విడిపోయిన సమయంలో చేసుకున్న ఒప్పందాలను కూడా విస్మరించారని ఆవేదన వ్యక్తం చేశారు.

**ఆధిపత్యమే లక్ష్యంగా..**

చిన్న రాష్ట్రాలను ఆర్థికంగా బలహీనపరిచి వారిపై ఆధిపత్యం చలాయించడమే లక్ష్యంగా బీజేపీ ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే ఆరోపించారు. గొప్ప గొప్ప మాటలు చెప్పే బండి సంజయ్, కిషన్‌రెడ్డి, డీకే అరుణ లాంటి నాయకులు ఇప్పుడేం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలు ఇక్కడ ఎంపీ ఎన్నికల్లో బీజేపీని నమ్మి 8 స్థానాలు ఇస్తే వారి కొంప ముంచారని ఆరోపించారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, త్వరలో మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రం నుండి అత్యధికంగా పన్నుల రేపేనా కేంద్రానికి వెళ్తున్నాయని, కానీ సంక్షేమం విషయంలో బీజేపీ పక్షపాత ధోరణి అవలంభిస్తుందని ధ్వజమెత్తారు.

**నైపుణ్య సహకారం**

షాద్‌నగర్ నియోజకవర్గం పరిధిలో చదువుకున్న యువతీ యువకులలో నైపుణ్యాలు పెంచి ఈ పారిశ్రామిక ప్రాంతంలో ఉద్యోగాల కల్పనకు తనవంతు కృషి చేస్తానని ఎంఎస్ఎన్ పరిశ్రమ అధినేత, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డి అన్నారు. ఎంఎస్ఎన్ అధినేత జీవన్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్‌ఖాన్, వెంకట్‌రాంరెడ్డి, చల్లా శ్రీకాంత్ రెడ్డి, రఘు, బాల్‌రాజ్ గౌడ్, చెంది తిరుపతి రెడ్డి, గడ్డం శ్రీనివాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

### కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీరని అన్యాయం

### మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్

**శామీర్‌పేట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బి.నర్సింలుయాదవ్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన ఈ సందర్భంగ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం శనివారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఎన్నికలు జరిగే రాష్ట్రాలకే ఎక్కువగా కేటాయింపులు చేశారన్నారు. ఎన్‌డిఏ ప్రభుత్వ రాష్ట్రాలకే అధికంగ నిధులు కేటాయించారని ఆయన విమర్శించారు. పన్నుల రూపంలో కేంద్రానికి 26వేల కోట్ల రూపాయలు వెళ్లినా తెలంగాణకు బడ్జెట్ కేటాయింపుల్లో ప్రాధాన్యత ఇవ్వలేదని దీన్ని తీవ్రంగ ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు.

### బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ సిపిఎం నిరసన

**దుద్యాల్, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త:** కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ ను నిరసిస్తూ ఆదివారం నాడు సిపిఎం దుద్యాల్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు బుస్స చంద్రయ్య మాట్లాడుతూ, నిర్మల సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెట్టిన 50 లక్షల 65 వేల 345 కోట్ల బడ్జెట్ కార్పొరేట్ సంస్థలకు అ నుకూలంగా ఉందన్నారు. పేద, మధ్య తరగతి కుటుంబాలకు, రైతులకు వ్యతిరేకంగా బడ్జెట్ ప్రవేశ పెట్టారని అందుకు సిపిఎం దుద్యాల్ మండల కమిటీ తరపున నిరసన వ్యక్తం చేస్తున్నామన్నారు. నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని అన్నారు.





తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు

ఇప్పటికైనా కేంద్ర బడ్జెట్ ను సవరించి తగిన స్థాయిలో అన్ని రంగాలకు న్యాయబద్ధంగా బడ్జెట్ కేటాయించే విధంగా పునఃరాలోచించాలని, లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. సిపిఎం నాయకులు మల్లయ్య, నర్సింలు, వెంకటయ్య, తిరుమలయ్య, అంజయ్య, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### బడ్జెట్‌లో తెలంగాణ హక్కులను కాలరాశారు

### కేశంపేట మాజీ జడ్పీటీసీ విశాల శ్రావణ్ రెడ్డి

**షాద్‌నగర్, కేశంపేట, ప్రభాతవార్త, (ఫిబ్రవరి 02) :** కేంద్ర బడ్జెట్ తెలంగాణ హక్కులను, ఆకాంక్షలను కాలరా సిందని కేశంపేట మాజీ జడ్పీటీసీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు విశాల శ్రావణ్ రెడ్డి తీవ్రస్థాయిలో ఆక్షేపించారు. బడ్జెట్‌పై నిరసనగా కాంగ్రెస్ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు ఆమె కేశంపేట మండలం నుండి హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌కు పెద్దఎత్తున కార్యకర్తలతో కలిసి వెళ్లి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర సమస్యలు, అభివృద్ధి అంశాలను పట్టించుకోలేదని విమర్శిం చారు. స్థూల దేశీయోత్పత్తికి ఐదు శాతం వాటాను అందిస్తున్న తెలంగాణను కేంద్రం నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. రాష్ట్రం నుండి రూ. 26 వేల కోట్ల పన్ను ఆదాయం కేంద్రానికి వెళ్లిందని గుర్తు చేశారు.



ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేస్తున్న మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి

### వికసిత్ భారత్ లక్ష్యంగా కేంద్ర బడ్జెట్

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీవర్ధన్ రెడ్డి

2025 బడ్జెట్‌ను దేశవ్యాప్తంగా అణగారిన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం, వికసిత్ భారత్ లక్ష్యంగా ప్రవేశపెట్టారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి అన్నారు. కేంద్ర బడ్జెట్‌పై స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. కేంద్ర బడ్జెట్‌పై చర్చకు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీ డీకే అరుణ అవసరం లేదని, పార్టీ కార్యకర్తలుగా ప్రతి అంశంపై తాము క్లారిటీ ఇస్తామని, కాంగ్రెస్ పార్టీ నాయకులతో ఎమ్మెల్యే సిద్ధమా..? అని ప్రశ్నించారు. కేంద్ర బడ్జెట్‌ను దేశ ప్రయోజనాలు, అన్ని వర్గాల ప్రజల సమగ్రాభివృద్ధి కోసం రూపొందిస్తారని అన్నారు.

**ఉపాధి కూలీలకు మొండిచేయి**

**- బుద్దుల జంగయ్య**

140 కోట్ల జనాభా కలిగిన దేశంలో 85 85 కోట్లకు పైచిలుకు కూలీలుగా పనిచేస్తున్న పేద ప్రజలు ఉపాధి కూలీల సంక్షేమ కోసం సరైన నిధులు కేటాయించకపోవడం విడ్డూరంగా ఉందని, ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న కూలీల సంక్షేమానికి తగ్గట్టుగా నిధులు కేటాయించకపోవడం విడ్డూరంగా ఉందని, ఇది పేదల ప్రభుత్వ కాదని, కార్పొరేట్ ధనవంతుల ప్రభుత్వమని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్య విమర్శించారు. కూలీలకు 200 రోజుల పాటు పనులు కల్పించాలని, రోజు కూలీ రూ.700 ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

# బస్సులో విద్యార్థుల ఫీట్లు

**ప్రమాదకరంగా ప్రయాణం**

**సమయానుకూలంగా బస్సులు లేక ఇబ్బందులు**

**ఫుట్ బోర్డుపైనే వేలాడుతూ ఇక్కట్లు**

**తాండూరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** తమ పిల్లలు కష్టపడి చదివి ఉన్నతంగా ఎదగాలని ఎంతో మంది తల్లిదండ్రులు ఆకాంక్షిస్తుంటారు.. పిల్లల చదువుల కోసం ఎంతో కష్టపడుతుంటారు. కొంతమంది తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఉన్నతంగా ఎదగాలంటూ ప్రైవేట్ పాటశాలలో చదివిస్తుంటారు. కాని ఎంతోమంది తల్లిదండ్రులకు ఆర్థిక స్థోమత ఉన్నా.. లేకపోయినా ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివిస్తుంటారు. అయితే, విద్యార్థులు చదువుకునేందకు వెళ్లాలంటే బస్సు ప్రయాణం ఎంతో ప్రమాదకరంగా మారింది. ఇంటి నుంచి వెళ్లిన విద్యార్థి క్షేమంగా ఇంటికి చేరుకుంటాడా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. వికారాబాద్ జిల్లా తాండూరు ప్రాతంలో విద్యార్థులకు బస్సు ప్రయాణం ఎంతో ప్రమాద కరంగా ఉంది. నియోజకవర్గంలోని వివిద మండలాల నుంచి తాండూరు పట్టణంలోని వివిద కళాశాలలకు, పాఠశాలలకు ఎంతో మంది విద్యార్థులు వస్తుంటారు.. వెళ్తుంటారు. విద్యార్థులకు అనుకూలంగా పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే సమయంలో బస్సు సౌకర్యం సక్రమంగా లేకపోవడంతో విద్యార్థులు నానా పాట్లు పడుతున్నారు. చాలి చాలని బస్సులు ఉండటంతో వచ్చిన బస్సును విడవకుండా ఎంతో సాహసం చేస్తూ ఫూట్ బోర్డుపైనే వేలాడుతూ ప్రయాణం చేస్తున్నారు. విద్యార్థులు అదుపుతప్పి కింద పడితే పెద్ద ప్రమాదం పొంచి ఉంది. తాండూరు - కోడంగల్, తాండూరు -చిచోళి మార్గంలో ఉదయం, సాయంత్రం వేళల్లో సమయానుకూలంగా బస్సులు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆ సమయానికి వచ్చిన ఒక్క బస్సుకే విద్యార్థులు అందరు తోపుకుంటూ.. ఫుట్ బోర్డుపైనే వేలాడుతూ.. ప్రయాణం చేస్తున్నారు. అయితే, విద్యార్థుల సాహస ప్రయాణాన్ని గమనిస్తున్న స్థానికులు ఆశ్చర్యపోతున్నారు. విద్యార్థులు పొరపాటున జారిపడితే ప్రాణాలకే ప్రమాదం ఉందంటూ ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు గుర్తించి విద్యార్థులకు సమయానుకూలంగా బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు.



బస్టాండ్‌లో బస్సుల కోసం ఎదురు చూస్తున్న విద్యార్థులు(ఫైల్ )



ఫుట్ బోర్డుపైనే వేలాడుతూ సాహస ప్రయాణం చేస్తున్న విద్యార్థులు

## తెలంగాణ సర్కారులో క్రీడలకు ప్రాధాన్యం

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



విజేతలుగా నిలిచిన ముంబై ఇండియన్స్ జట్టుతో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే

**నందిగామ ఫిబ్రవరి 2 ప్రభాతవార్త** గ్రామీణ ప్రాంతాలలో యువకుల ప్రతిభ పాటవాలను వెలికి తీసి దేశ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు తెలంగాణ సర్కారులో సీఎం రేవంత్ రెడ్డి క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నారని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. ఆదివారం నందిగామ మండల కేంద్రంలో మాజీ ఎంపీటీసీ కొమ్ము కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్ పి ఎల్ 8క్రికెట్ టోర్నమెంట్ ముగింపు వేడుకల్లో విజేతలైన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత పైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని ,యువకులు, విద్యార్థులు చదివే కాకుండా క్రీడలతో పాటు అన్ని రంగాలలో రాణించాలన్నారు. టోర్నమెంట్ మాజీ ఎంపీటీసీ కొమ్ము కృష్ణ ను అభినందించారు. మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడా పోటీలలో గెలుపు ఓటములు పట్టించుకోకుండ క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. హోరా హోరీగా జరిగిన ఫైనల్ మ్యాచ్లో గెలుపొందిన ముంబై ఇండియన్ జట్టును అభినందిస్తూ విన్నర్ కప్పు తో పాటు రూ.30 వేలు ప్రైజ్ మనీ అందజేశారు. రన్నర్ గా నిలిచిన ఆర్ సి బి జట్టుకు వందర్ కప్పుతో పాటు రూ.20 వేలు ప్రైజ్ మనీ అందజేశారు. ఈ వేడుకల్లో మాజీ ఎంపీపీ ఏం శివశంకర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపీటీసీ చంద్రపాల్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ నర్సింలు, పి రఘు, ముబారక్, బాలరాజు గౌడ్, రాయికల్ శీను, చిలకమర్రి నర్సింలు, చించేటి కృష్ణ గౌడ్, బొమ్మగల నర్సింలు, బి జంగయ్య గౌడ్, విక్టరీ కృష్ణ యాదవ్, అంజి యాదవ్ , త దకల జంగయ్య, చాకలి బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వీయ రక్షణ అమ్మాయిలకు చాలా అవసరం

### కేజీబీవీ ఎస్ఓ దేవి కిషన్ నాయక్

**కుల్కచర్ల, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** అమ్మాయిలు స్వీయ రక్షణకై కరాటే నేర్చుకోవాలని కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ దేవీ కిషన్‌నాయక్ అన్నారు. ఆదివారం వికారాబాద్ క్లబ్ ఫంక్షన్ హాల్ లో మాస్టర్ జపాన్ ఆర్గనైజేషన్ల సంయుక్తంగా నిర్వహించిన ఆరవ జాతీయ ఓపెన్ కరాటే మరియు కుంగ్ఫ్ పోటీలలో కుల్కచర్ల కేజీబీవీ పాఠశాలకు చెందిన పలువురు అమ్మాయిలు పాల్గొని ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఆపద సమయంలో తమకు తాము రక్షణ పొందేందుకు ప్రతి పాఠశాలలోూ విద్యార్థిని విద్యార్థులకు కరాటేను నేర్పించాలని ఆమె పిలుపునిచ్చారు. పాఠశాలకు చెందిన విద్యార్థినిలు కటాస్‌లో 8 మంది విద్యార్థులు బ్రౌన్ బెల్ట్ సాధించగా పాయల్ సిల్వర్ మెడల్ సాధించిందని ఆమె తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు టోర్నమెంట్ ఆర్గనైజర్ ఎండి కాజా పాషా సర్టిఫికెట్స్ మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ సుజాత, మాస్టర్ నరసింహులు, కరాటే మాస్టర్ జిల్లెల్ల రమేష్ విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

# గులాబీమయమైన జన్వాడ

### బీఆర్ఎస్‌లో చేరిన బిజెపి నాయకులు

**శంకర్ పల్లి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** శంకర్ పల్లి మండలంలోని జన్వాడ గ్రామం గులాబీమయమైంది. ఈ సందర్భంగా మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పటోళ్ల కార్తీక్ రెడ్డిలకు డప్పు వాయిద్యాలు, బోనాలు, కోలాటాలు, బాణాసంచా కాల్పుల మూత మధ్య కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బిజెపికి చెందిన గౌడ్ చర్ల వెంకటేష్ సవిత ఇంద్రారెడ్డి సమక్షంలో టిఆర్ఎస్ లో చేరారు. అనంతరం సబితాఇంద్రారెడ్డి, రాష్ట్ర నాయకులు కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ.. అబద్ధాల హామీలతో గద్దెనెక్కి, అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి చరమ గీతం పాడాలన్నారు. జన్వాడ గ్రామాన్ని ప్రజల కోరిక మేరకు మునిసిపల్ లో కలపవద్దని డిమాండ్ చేశారు. చేవెళ్ల బీఆర్ఎస్ పార్టీకి కంచుకోట అని ఎప్పుడు ఎన్నికలు వచ్చిన తప్పక గెలుపు సాధిస్తామన్నారు. గ్రామ ప్రజల కోరిక మేరకు జన్వాడ గ్రామాన్ని మునిసిపాలిటీలో కలుపవద్దని ఏకగ్రీవంగా తీర్మానించినట్లు గౌడిచర్ల వెంకటేష్ పేర్కొన్నారు. బీజేపీ పార్టీకి రాజీనామా చేసి వేలాదిమంది అనుచరులతో సబితా ఇంద్రారెడ్డి, కార్తీక్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. పట్లోళ్ల కుటుంబానికి ఎప్పటికి అండగా ఉంటామన్నారు. జన్వాడ గ్రామం బీఆర్ఎస్ పార్టీకి కంచుకోట అని అన్నారు. తన అన్న గ్రామ తాజా మాజీ సర్పంచ్ నరసింహా,గ్రామ పెద్దలు,పార్టీ పెద్దల సహకారంతో పార్టీ పటిష్టత కోసం పాటుపడతామన్నారు. మండల పార్టీ అధ్యక్షులు గండిచర్ల గోవర్ధన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో యువ నేత, జాతీయ మీడియా స్పోక్స్ పర్సన్ పి కార్తీక్ రెడ్డి, మాజీ చైర్మన్ నాగేందర్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు దేశమోళ్ ఆంజనేయులు, శంకర్ పల్లి సొసైటీ చైర్మన్ శశిధర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ కె నారాయణ, మాజీ మార్కెట్ చైర్మన్ మానిక్ రెడ్డి, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ కురుమ వెంకటేష్, బీఆర్ఎస్ నాయకులు గౌడిచర్ల నరసింహా, నాగేందర్, కేశం గోపాల్, అశోక్, గౌడిచర్ల రాములు, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్, లింగం, ఎజాస్, పి సురేష్, కె శ్రీను, సి హెచ్ వీరయ్య, జాఫర్, ఏ రాములు, నరసింహా రెడ్డి, ఇంద్రసేనా రెడ్డి, ఫరిద్, తదితరులు పాల్గొన్నారు.



కుట్టుమిషన్, సర్టిఫికెట్ అందజేస్తున్న సామ రంగారెడ్డి

## మహిళ సాధికారికతోనే అభివృద్ధి : చింతల

**ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** మహిళా సాధికారికతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్‌యాదవ్ పేర్కొన్నారు. నాగోల్ డివిజన్ ఇంద్రప్రస్థ కాలనీలో హ్యూమానిటీ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ ప్రెసిడెంట్ కాలంశెట్టి లయ ఆధ్వర్యంలో మహిళలకు స్కిల్ డెవలప్మెంట్ ఎన్పవర్మెంట్ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కుట్టుమిషన్లు శిక్షణ పొందిన వారికి కార్పొరేటర్ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్‌తో పాటు ముఖ్యఅతిథులుగా బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సామ రంగా రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల సురేందర్‌యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అందరూ హ్యూమానిటీ చారిటబుల్ ట్రస్ట్ ఉచిత కుట్టు మిషన్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళల జీవన ఉపాధి, ఆర్థిక అభివృద్ధికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. ఉచితంగా పేద మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ ఇస్తున్న హ్యూమానిటీ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులను అభినందించారు. రాబోయే అనంతరం లక్కీడ్రాలో విజేతలకు కుట్టు మిషన్‌లు, సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు వరకుమార్, నీరజ, కాశీనాథం, కాలనీవాసులు కాలంశెట్టి హరిబాబు, గోపాల్, ప్రేమ్‌బాబు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## హెడ్‌కానిస్టేబుల్ పదవీ విరమణ



మహమ్మద్ యాసిన‌ను సన్మానిస్తున్న సహ ఉద్యోగులు

**ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** నాగోల్ ఆర్టిఏ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న హెడ్‌కానిస్టేబుల్ మహమ్మద్ యాసిన్ పదవీ విరమణ పొందారు. పదవి విరమణ కార్యక్రమం నాగోల్ ఇంచార్జ్ ఆర్టీఓ అమర్‌నాథ్ ఆధ్వర్యంలో నాగోల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జేటిసి రమేష్ హాజరై యాసిన్‌తో తనకి ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా యాసిన్‌ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. యాసిన్ బ్యాచ్ ఇన్‌స్పెక్టర్లు, కానిస్టేబుల్స్, నాగోల్ సిబ్బంది పాల్గొని సన్మానించారు.

## ఉచిత వైద్య శిబిరానికి అపూర్వస్పందనం



శిబిరంలో పాల్గొన్న వైద్యులు, కాలనీవాసులు

**ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** ఆసుపత్రి వారు కాలనీవాసుల ఆరోగ్య సంరక్షణను దృష్టిలో పెట్టుకొని ఉచితంగా వైద్యశిబిరం నిర్వహించడం అభినందనీయమని చైతన్యపురి డివిజన్ టిఆర్ఎస్ నాయకుడు ఎస్.చంద్రశేఖర్‌రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జి.లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. నాగోల్ సుప్రజా ఆసుపత్రి డీజీఎం ఏవి.రావు ఆధ్వర్యంలో ఆదివారం చైతన్యపురి డివిజన్ భవానినగర్‌కాలనీ మహిళా సంక్షేమ సంఘం భవనంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కాలనీలోని పలువురికి వైద్య పరీక్షలు చేయడంతో పాటు ఉచితంగా రక్త పరీక్షలు నిర్వహించిన వైద్యులు ఆరోగ్య సంరక్షణకు సంబంధించి పలు సలహాలు, సూచనలు చేయడంతో పాటు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలను కాలనీ పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు సంతోష్‌కుమార్, గిరిధర్, ప్రకాష్, ఆసుపత్రి వైద్యులు కార్తికేయన్, భరత్, నాగరాజ్, సోనీ, దివ్య, అనూష సిబ్బంది పాల్గొన్నారు.

## పద్మారావును పరామర్శించిన కృష్ణమాదిగ



పద్మారావుగౌడ్‌ను కలిసిన మందకృష్ణ మాదిగ

**సికింద్రాబాద్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** ఇటీవల గుండెపోటుకు గురై కోలుకున్న సికింద్రాబాద్ శాసనసభ్యుడు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావుగౌడ్‌ను ఎంఆర్‌పిఎస్. వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ ఆదివారం మోండా మార్కెట్‌లోని ఆయన నివాసంలో కలుసుకొని పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆయన ఈ సందర్భంగా ఆకాంక్షించారు. అదే విధంగా ఈ నెల 7 వ తేదిన తన ఆధ్వర్యంలో ఎల్.బీ.స్టేడియం నుంచి నిర్వహించే వేల గొంతుకలు, లక్ష డప్పులు కార్యక్రమానికి మద్దతు తెలపాలని మంద కృష్ణ మాదిగ ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ ను కోరారు. అందుకు పద్మారావు గౌడ్ సానుకూలంగా స్పందించి మద్దతును తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మీ, యువ నేతలు కిషోర్ కుమార్, రామేశ్వర్ గౌడ్, బీ.ఆర్.ఎస్. నాయకుడు లింగాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 'వెయ్యి గొంతులు లక్ష డప్పుల'ను విజయవంతం చేయండి

**అడ్డగుట్ట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** మందకృష్ణ మాదిగ తలపెట్టిన వెయ్యి గొంతులు లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ ఆదివారం అడ్డగుట్టలో ఎంఆర్పిఎస్ నేతలు వేణుగోపాల్ మాదిగ జోగు దశరథ మాదిగల ఆధ్వర్యంలోర్యాలీ నిర్వహించారు. పెద్దయెత్తున విజయవంతం చేయాలని వారు కోరారు.



అడ్డగుట్టలో ర్యాలీ నిర్వహిస్తున్న నేతలు

# రొబోటిక్ సర్జికల్ సిస్టం వినియోగంపై వర్క్‌షాప్

**పంజగుట్ట,ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త):** బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ ఇన్స్టిట్యూట్‌లోని యూరో ఆంకాలజీ విభాగం వారు యూరో ఆంకాలజీలో రొబోటిక్ సర్జికల్ సిస్టం వినియోగంపై ప్రత్యేక వర్క్ షాపు నిర్వహించింది. వర్క్ షాపులో హాస్పిటల్ సర్జికల్ ఆంకాలజీ విభాగపు అధిపతి డా. టిఎస్ రావ్ మార్గదర్శకత్వంలో యూరో ఆంకాలజీ విభాగపు అధిపతి డా. రాకేష్‌శర్మ నేతృత్వంలోని సుశిక్షితులైన శస్త్ర చికితిత్స నిపుణులు అత్యాధునిక రొబోటిక్ సర్జికల్ సిస్టంను ఉపయోగించి ఎలాంటి సంక్లిష్టమైన శస్త్ర చికిత్సలు చేయవచ్చో లైవ్‌లో ప్రదర్శిస్తూ శిక్షణ ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా రెండు రోజుల పాటూ రొబోటిక్ సర్జికల్ వ్యవస్థను ఉపయోగించి ప్రొస్టెటెక్టమీల నుండి లాప్రోస్కోపిక్ సిస్టెటమీస్ లతోపాటు ఖచ్చితత్వంతో కూడిన నెఫ్రెక్టమీస్ వరకు పలు రకాలైన శస్త్ర చికిత్సలను డా. రాకేష్‌శర్మ, సీనియర్ యూరో ఆంకాలజిస్టు, యూరో ఆంకాలజీ విభాగాధిపతి నేతృత్వంలో డా. శ్రీవత్స నరసింహ, డా. అశ్విన్ గిరిధర్, డా. అమిరేష్ మోహన్ లతో కూడిన శస్త్రచికిత్స నిపుణుల బృందం ద్వారా వివరించబడ్డాయి. రెండు రోజుల పాటు నిర్వహించబడిన ఈ వర్క్ షాపును ప్రత్యేక కార్యక్రమంలో నందమూరి బాలకృష్ణ, చైర్మన్, ద్వారా ప్రారంభించడం జరిగింది. కార్యక్రమంలో డా. రాఘవరావు పోలవరపు, ట్రస్టు బోర్డు సభ్యులు, డా. కె కృష్ణయ్య, డా. టియస్ రావు, మెడికల్ డైరెక్టర్, లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నందమూరి బాలకృష్ణ, మాట్లాడుతూ రొబోటిక్ సర్జరీ సిస్టంను హాస్పిటల్‌లో గతంలోనే అందుబాటులోకి తీసుకొచ్చామని వివరించారు. ఈ వ్యవస్థను ఉపయోగించి సుమారు ఎనిమిది వందలకి పైగా శస్త్ర చికిత్సలను చేయడం ఒక రికార్డని తెలుపుతూ జనవరి చివరి రోజు అత్యాధునిక నాలుగవ జనరేషన్ డావిన్సి రాబొటిక్ వ్యవస్థను హాస్పిటల్ అందుబాటులోకి తీసుకొచ్చామని గుర్తు చేశారు. ఇతర హాస్పిటల్స్ కన్నా బసవతారకంలో ఈ రొబోటిక్ శస్త్ర చికిత్సలను అత్యంత అందుబాటైన ధరలలో చేస్తున్నామని వివరించారు. ఇలా ఎప్పటికప్పుడు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన వ్యవస్థలను బసవతారకం ప్రవేశపెడుతుందని వాటి ద్వారా సంపాదించిన విజ్ఞానాన్ని, అనుభవాన్ని పంచడానికి ఇలాంటి ఎన్నో వర్క్ షాపులను నిర్వహిస్తోందని ప్రకటించారు. అంతే గాకుండా రెండు తెలుగు రాష్ట్రాలలో ఎన్నో చోట్ల ప్రత్యేక క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపులను హాస్పిటల్ నిర్వహిస్తోందని తద్వారా క్యాన్సర్ ను ముందస్తుగా గుర్తించే ప్రయత్నం చేస్తోందని కూడా వివరించారు.




ప్రత్యేక వర్క్ షాపులో పాల్గొన్న యూరో ఆంకాలజీ విభాగం



మణికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002-03 బ్యాచ్ విద్యార్థులు

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**నార్సింగి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** నార్సింగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుకున్న "2002-2003 బ్యాచ్" విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనంను ఘనంగా జరుపుకున్నారు. తమకు విద్యాబుద్దులు నేర్పించిన నాటి ఉపాధ్యాయులు ఫసియొద్దీన్, యాదగిరి, కమలొసింగ్, ప్రభావతి, శ్రీదేవి, అనిత, శైలజ పాధ్యాయులు ప్రభాకర్‌రెడ్డిలను ఘనంగా సత్కరించారు. అనంతరం విద్యార్థులు నవీన్, శ్రీను, సంతోష్, రాఘవేందర్, పద్మారావ్, దేవేందర్, రాజు, నర్సింగ్, శ్రీనాథ్, శ్రీకాంత్, కృష్ణ, రమేష్, అనంతరావ్,స్వప్న, విజయలక్ష్మీ, సరిత, రాధిక, శోభ, సౌందర్య, విజయ నిర్మల, దీప, రజని, మాధవి, నాగరాణి, నవనీత ఇలా అందరూ ఆ పాత మధుర జ్ఞాపకాల జడివానలో తడిసి ముద్దయ్యారు. ఉన్నత స్థాయి ఉద్యోగాలు చేస్తున్న వారు, ఉన్నత స్థాయి వ్యాపారాలు, రాజకీయ పదవులలో ఉన్న వారంతా అక్కడికి వచ్చి తమతమ హోదాలు మరిచి అరేయ్... ఒరేయ్... అంటూ తమ స్నేహితులను నిక్‌నేమ్‌లతో పిలుచుకుంటూ నృత్యాలు చేస్తూ ఆనంద సాగరంలో మునిగి తేలారు. తరగతి గదుల్లో ఏ బెంచీలో కూర్చునే వారు? ఏ ఆటలంటే, ఏ వంటలంటే తమ స్నేహితులకు ఇష్టమో గుర్తు చేసుకొని, అలనాడు చేసిన అల్లరి, చిలిపి చేష్టలను జ్ఞప్తికి తెచ్చుకొని నవ్వుల జడివానలో మునిగితేలారు. అన్నింటిని మరిచి చిన్న పిల్లల్లా మారిపోయి ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనంను జీవితాంతం గుర్తు పెట్టుకునేలా ఆడి,పాడి ఆనందపరవశులయ్యారు.

## నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

**నార్సింగి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** విద్యుత్ లైన్ల మధ్య మరమ్మత్తుల కారణంగా నేడు ఈ క్రింది ప్రాంతాలలో కరెంటు సరఫరాలో అంతరాయం కలుగుతుందని, ఇందుకు వినియోగదారులంతా సహకరించాలని కిస్మత్‌పూర్ ఏఇ మల్లేష్‌రాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. 11.కేవీ డిఫెన్స్ కాలనీ ఫీడర్ పరిధిలోని ఆర్.వి.నిర్మాణ్, ట్రంప్ విల్లాస్, సాయిబాబా కాలనీ, డిఫెన్స్ కాలనీ, రామ్‌కి విల్లా, ఖాదర్, ఎన్ఆర్ఐ కాలనీలలో ఉదయం 11.గంటల నుంచి మధ్యాహ్నం 3.గంటల వరకు కరెంటు సరఫరా ఉండదని వివరించారు.

## ధర్నాలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**చార్మినార్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బడ్జెట్‌లో తెలంగాణకు మొండి చెయ్యి ఇవ్వటంతో టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు ఆదివారం బషీర్‌బాగ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి హైదరాబాద్ పాతబస్తీ బహదూర్‌పుర, చార్మినార్, యాకుత్‌పుర, చాంద్రాయణగుట్ట అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు వలీ ఉల్లా షరీఫ్, బహదూర్‌పుర, చార్మినార్, యాకుత్‌పుర, చాంద్రాయణగుట్ట అసెంబ్లీ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిలు పులిపాటి రాజేష్ కుమార్,ముజీబుల్లా షరీఫ్,బోయ నగేష్,కె.రవిరాజ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని తెలిపారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందునే కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంపై వివక్ష చూపించిందని వారు తెలియజేశారు.



ధర్నాకు తరలి వెళుతున్న పాతబస్తీ కాంగ్రెస్ నాయకులు



టైక్వాండోలో శిక్షణ పొందినవారికి బెల్ట్స్, సర్టిఫికెట్స్ పంపిణీ చేస్తున్న దృశ్యం

## పిల్లలు ఆత్మ రక్షణ కళలల్లో ప్రావీణ్యం పొందాలి

### -బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ వినయ్‌కుమార్

**చిక్కడపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** మహిళలు,పిల్లలు ఆత్మ రక్షణ కళలల్లో ప్రావీణ్యం పొందాలని బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ అన్నారు. ఆదివారం గాంధీనగర్ డివిజన్ లోని కెనరా బ్యాంక్ పార్క్, జీహెచ్ఎంసీ ప్లే గ్రౌండ్స్‌లో హైదరాబాద్ టైక్వాండో మార్షల్ ఆర్ట్ నిర్వాహకుడు, మాస్టర్ బి.కృష్ణ ఆధ్వర్యంలో బెల్ట్ గ్రేడింగ్, కలర్స్, బ్లాక్ బెల్ట్ సర్టిఫికెట్స్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎ.వినయ్‌కుమార్ పాల్గొని శిక్షణ పొందుతున్న 80 మందికి కలర్ బెల్ట్స్, సర్టిఫికెట్స్ అందజేశారు. ఎ.వినయ్‌కుమార్ మాట్లాడుతు విద్యార్థులు చదువుతోపాటు మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ పొందితే తమ స్వయం రక్షణ కొరకు ఉపయోగపడుతుందని అన్నారు. మహిళలు కూడా ఇందులో శిక్షణ పొందితే ఆత్మ రక్షణ,ఆరోగ్యం పెంపొందుకోవచ్చని అన్నారు. అనంతరం విద్యార్థులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఎగ్జామినర్ సంజయ్ సింగ్, కోచన్లు మనీష్, రఘు, ఎస్. స్వామి, క్రీడాకారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో టైక్వాండో రాష్ట్ర కార్యదర్శి మీర్ వహాజ్ అలీ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## జనరంజకమైన బడ్జెట్

**నిజాంపేట్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** బిజెపి జనరంజకమైన బడ్జెట్ వేతన జీవులకు ఆదాయపన్ను భారీ ఊరట నిస్తుందని నిజాంపేట అధ్యక్షులు బిక్షపతి యాదవ్ అన్నారు. దేశంలోని నరేంద్ర మోడీ నాయకత్వంలో శనివారం పార్లమెంట్లో ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన 2025-26 కు సంబంధించిన నిజాంపేట అధ్యక్షులు బిక్షపతి యాదవ్ మాట్లాడారు. బడ్జెట్లో దేశంలోని దాదాపు 31 శాతం మధ్యతరగతి ఉద్యోగులకి సంబంధించిన వేతన జీవులకు కొత్త పన్ను విధానం ద్వారా 12 లక్షల వరకు ఎలాంటి పన్ను చెల్లించనక్కర్లేదని స్టాండర్డ్ డిడక్షన్తో 75000 వేళ్ళతో కలుపుకుంటే 12 లక్షల 75 వేల వరకు పన్ను చెల్లించనవసరం లేదని ఈ యొక్క కొత్త పన్ను విధానం ద్వారా సగటు మధ్యతరగతికి చెందిన ఉద్యోగి నెలకి సుమారుగా 10 నుండి 12 వేల వరకు లబ్ధి పొందుతారని ప్రస్తుతం ఉన్న పన్ను మినహాయింపు వార్షిక ఆదాయం 5 లక్షల వరకు ఉన్న దానిని 12 లక్షలకి పెంచడమే కాకుండా రెంటల్ ఆదాయాన్ని 2.4 లక్షల నుంచి 6 లక్షలకు పెంచి దానిపైన ఛార్జ్ చేసే టిడిఎస్ కూడా మార్పు చేయడం ద్వారా కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం బీద మధ్యతరగతి ప్రజల సంక్షేమం పైన ఎంత భరోసాగా ఉందో తెలుస్తుందని ఇంతటి జనరంజక బడ్జెట్ను ప్రవేశపెట్టినందుకు నిజాంపేట అధ్యక్షులు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ, నిర్మల సీతారామన్ ఫోటోలకి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి దాసి నాగరాజు, మీడియా సెల్ కన్వీనర్ సుమన్ రావు, ఓబిసి కార్యదర్శి రవి యాదవ్, లీగల్ సెల్ కన్వీనర్ శేషారావు, ప్రధాన కార్యదర్శి సచిన్, కార్యదర్శి సతీష్ కృష్ణ, సెక్రెటరీ కౌశిక్, ఓబీసీ అధ్యక్షులు వెంకటేష్ ముదిరాజ్, అధికార ప్రతినిధి సంతోష్, ఓబీసీ వైస్ ప్రెసిడెంట్ మల్లేశం, కన్వీనర్ సురేష్, పాండు ఇతర సీనియర్ నాయకులు, ఉద్యోగస్తులు పాల్గొన్నారు.



మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న పార్టీ శ్రేణులు

## నేడు పుష్కర కుంభాభిషేక మహోత్సవం

### పాల్గొననున్న ఎమ్మెల్యే సబితారెడ్డి

**ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** ఆర్కేపురం డివిజన్ టెలిఫోన్ కాలనీ రోడ్డునం.1లోని జ్ఞానసరస్వతి దేవాలయ స్థాపించి పుష్కరకాలం అయినా సందర్భంగా దేవాలయంలో కాలనీ అసోసియేషన్, దేవాలయ కమిటీ సంయుక్తంగా నిర్వహించే పుష్కర కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పటోళ్ల సబితాఇంద్రారెడ్డి హాజరవుతారని మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, ఉద్యమకారులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పెద్దఎత్తున హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## కేంద్ర బడ్జెట్లో తెలంగాణపై వివక్ష : భాస్కర్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణ పట్ల వివక్షత చూపించారని టీపీసీసీ సభ్యుడు దేప భాస్కర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ పట్ల వివక్షకు నిరసనగా టీపీసీసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమానికి మహేశ్వరం నియోజకవర్గం నుంచి పెద్దఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బయలుదేరారు. ఈ సందర్భంగా భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ బీజేపీకి 8 మంది ఎంపీలు ఉన్నారని, అయినా నిధులు తేవడంలో పూర్తిగా విఫలం అయ్యారని, రాష్ట్రంలో ఒక్క ప్రాజెక్టుకూ జాతీయ హోదా ఇవ్వలేదన్నారు. గత నెలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రూ. 3 లక్షల కోట్లకు సంబంధించిన పథకాలు, ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారని, తెలంగాణకు మాత్రం కేంద్ర ప్రభుత్వం మొండి చేయి చూపడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి, నందిగామ నరసింహ, వెంకటేష్‌గౌడ్, రాజునాయక్, మన్న రవి, శ్రీధర్, వంశీరెడ్డి పాల్గొన్నారు.

## పారిశుధ్య నిర్వహణ మెరుగ్గా ఉండేలా చర్యలు



ఓల్డ్ మలక్ పేట్ లో డస్ట్ బిన్లను ఏర్పాటు చేస్తున్న డివిజన్ ఎంఐఎం అధ్యక్షుడు సైఫుద్దీన్ షఫీ, ఏఎంహెచ్‌ఓ రుద్ర భాస్కర్

**మలక్‌పేట, ఫిబ్రవరి 2,ప్రభాతవార్త:** పారిశుధ్య నిర్వహణ మెరుగ్గా ఉండేలా చర్యలు చేపడుతున్నట్లు ఓల్డ్ మలక్‌పేట్ డివిజన్ ఎంఐఎం అధ్యక్షుడు సైఫుద్దీన్ షఫీ పేర్కొన్నారు. డివిజన్ లోని పలు ప్రాంతాలలో జీపిఎస్ విధానంతో ఏర్పాటుచేసిన డస్ట్ బిన్లను అధికారులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ లో చెత్తాచెదారం పేరుకు పోకుండా శానిటేషన్ విభాగం సిబ్బంది తగిన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ప్రజలకు ఇబ్బంది తలెత్తకుండా డివిజనల్ లోని వివిధ ప్రాంతాలలో డస్ట్ బిన్ లను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంహెచ్‌ఓ రుద్ర భాస్కర్ శానిటేషన్ విభాగం సూపర్ వైజార్ వినోద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీహరిహర నామ స్మరణ 59వ వార్షికోత్సవం

**కంటోన్మెంట్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** సికింద్రాబాద్ పికెట్ గార్డెన్‌లో శ్రీహరిహర నామస్మరణ సంఘం వారు నిర్వహించిన 59వ వార్షికోత్సవం లో కంటోన్మెంట్ బోర్డ్ మెంబర్ జన్యావుల రామకృష్ణ పాల్గొని పెద్దల ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 59 సంవత్సరాలుగా హరిహర నామస్మరణ చేస్తూ హైందవ సమాజాన్ని జాగృతం చేస్తున్న సంఘం వారి కృషి ఎనలేనిదని. వారికి నా పాదాభివం దనాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘం చైర్మన్ కొప్పునూరి బసప్ప, అధ్యక్షులు సోమ నాగరాజు, ప్రధాన కార్యదర్శి మారోజు హనుమంతరావు, పాల్గొన్నారు.

## నిరసన కార్యక్రమానికి తరలివెళ్లిన నేతలు



నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీగణేష్

**కంటోన్మెంట్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణపై వివక్ష చూపి నిధుల కేటాయింపులో అన్యాయం చేసినందుకు నిరసనగా ఆదివారం సాయంత్రం 4 గంటలకు ట్యాంక్ బ్యాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన భారీ నిరసన కార్యక్రమంలో కంటోన్మెంట్ నియోజక వర్గ ఎమ్మెల్యే శ్రీగణేష్ తరలి వెళ్లారు. ఆయనతో పాటు వందలాధిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,ఆలయ కమిటీ సభ్యులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,మార్కెట్ యార్డు కమిటీ,మహిళా కాంగ్రెస్,యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్‌యుఐ నాయకులు పాల్గొన్నారు.

## మేకల నగేష్ ఆధ్వర్యంలో డప్పుల ప్రదర్శన



డప్పుల ప్రదర్శన

**నిజాంపేట్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** ఫిబ్రవరి 7వ తేదిన జరిగే లక్ష డప్పులు వేల గొంతులు ప్రదర్శనను విజయవంతం చేయాలని దళిత ఐక్య వేదిక సంఘం అధ్యక్షులు మేకల నగేష్ అన్నారు. దేశ అత్యున్నత న్యాయ స్థానం ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ఇచ్చిన తీర్పును అసెంబ్లీ సాక్షిగా అమలు చేస్తామని చెప్పి మాట తప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పాలని, ఆదివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్ లో మేకల నగేష్ ఆధ్వర్యంలో డప్పుల ప్రదర్శన ద్వారా ఫిబ్రవరి 7వ తేదిన మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరిగే లక్ష డప్పులు వేలగొంతుల కార్యక్రమానికి మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో ఎం.జె.ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ముక్కర్ల లాలయ్య పాల్గొన్నారు.

## మహనీయులను మరువద్దు :

**చిక్కడపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** పురుషులతో పాటు మహిళలు సమానమేనని చాటి చెప్పడమే.. లక్ష్యంగా సాగింది లింగ సమానత్వం సంపాదించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ప్రభుత్వాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. దీనివల్ల ధైర్యం ఆలోచించే శక్తి, కదిలించి పురోగమించే ఉత్తేజాన్ని కలిగించింది అని అన్నారు.256 మంది భారతీయ ధీర వనితలు స్ఫూర్తికాంతుల స్ఫూర్తి వారిపాత్రలను పోషించి ప్రజల మన్ననలు పొందిన విద్యార్థినిలను తెలంగాణ బాలోత్సవం పిల్లలను అభినందనలు తెలిపారు 2 న ఆదివారం ఉదయం 11 గంటలకు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలోని ఐలమ్మ ఆర్ట్ గ్యాలరీ లో జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ బాలోత్సవం అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జాతి గౌరవాన్ని నిలిపిన మహనీయులనే మరవద్దు వీరమాతలు చూపిన మార్గంలో.. బాలికలు వారిని అనుసరించడం వారి స్ఫూర్తిని పొందారని అన్నారు ఆడ పిల్లలంటే అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. మార్పుకు నాంది నీలోనే ఉందని ఆలోచించేలా..చేసిందని అన్నారు. కార్యక్రమం కర్తవ్యాన్ని బోధించిందని అన్నారు. అలరించే.. ఆలోచించే... షీరోస్ తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో తెచ్చి ఈ కార్యక్రమం స్ఫూర్తిగా నిలిచిన ప్రవాస భారతీయులు జాస్తి శివరామ కృష్ణ బృందంకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ బాలోత్సవం ఉపాధ్యక్షురాలు కే సుజావతి, ఇ. మమత, కవయిత్రి రూప, రుక్మిణీ, నవీన్, బ్రాహ్మణి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# మూసి నిర్వాసితులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు

### టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్

**మలక్‌పేట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** మూసి నిర్వాసితులందరికీ రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించడం జరుగుతుందని టిపిసిసి ప్రధాన కార్యదర్శి చెకోలేకర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. మూసారంబాగ్ మూసి పరివాహక ప్రాంతంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి పర్యటించి మూసి నిర్వాసితులతో సమావేశమై వారికి అండగా ఉంటామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పక్క ఇల్లు కోల్పోతున్న వారికి ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉందన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి పేరుతో విపరీతంగా దోపిడీ చేసి రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారని ఆరోపించారు. సంవత్సరం నుంచి కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను చేపట్టడంతో పాటు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తోందని తెలిపారు. పేద రైతులు, వ్యవసాయం చేస్తున్న వారికి రైతుబంధును ఇవ్వడం జరుగుతుందని, వ్యవసాయం చేయని వారికి రైతుబంధు ఇవ్వడం కుదరదని చెప్పారు. గత పది సంవత్సరాలలో కెసిఆర్ అభివృద్ధి పేరు చెప్పి మూసి పరివాహ ప్రాంత వాసులకు ఒక్క ఇల్లు కూడా కేటాయించలేదని ఆరోపించారు. కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రధాని మోడీ ఫ్రెండ్స్ కు లబ్ధి చేకూర్చేలా ఉందని, తెలంగాణ రాష్ట్రం అంటే కేంద్రానికి చాలా చిన్న చూపు ఉందని విమర్శించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది కాంగ్రెస్ అని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు చాలా అన్యాయం చేసిందని, రాష్ట్రం నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు, ఆరు మంది ఎంపీలు ఉన్నారని, రాష్ట్రానికి నిధులు ఏమి తెచ్చారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కిషన్ సింగ్, మహమ్మద్ షకీల్ , డివిజన్ అధ్యక్షులు లింగాల శ్రీనివాస్ గౌడ్, షాహిద్, చక్రపాణి తదితరులు



మూసారాంబాగ్ మూసి పరివాహక ప్రాంతంలో పర్యటిస్తున్న చెకోలేకర్ శ్రీనివాస్ తదితరులు

## అక్షరాభ్యాస కార్యక్రమాన్ని సద్వినియోగించుకోండి

**కేశంపేట ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** షాద్ నగర్ పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో నేడు సోమవారం ఉదయం 9:45గంటలకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని షాద్ నగర్ నియోజకవర్గ కేశంపేట మండలాల్లోని అన్ని గ్రామాల చిన్నారుల తల్లిదండ్రులు వసంత పంచమిని పురస్కరించుకుని తమ పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం చేయించుకోవాలని ఆయన తెలిపారు.

## లక్షల డప్పులు వెయ్యిల గొంతుకలు పోస్టర్ విడుదల



**కేశంపేట ఫిబ్రవరి 2 ప్రభాతవార్త** ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లక్షల డప్పులు వేల గొంతుకల సాంస్కృతిక మహా ప్రదర్శన కార్యక్రమం వాల్ పోస్టర్, మరియు కరపత్రాలను ఆదివారం కాకు నూర్ గ్రామంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్టాచ్ వద్ద ఎమ్మార్పీఎస్ కాకునూరు గ్రామ కమిటీ అధ్యక్షుడు డోల్ రాజు మాదిగ ఆధ్వర్యంలో విడుదల విడుదల చేయడం జరిగిందని అన్నారు . ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చిర్ర శీను మాదిగ. ఈ సందర్భంగా చిర్ర శీను మాట్లాడుతూ ఫిబ్రవరి 7 తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమానికి కాకునూర్ గ్రామం నుండి డప్పులతో పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గంజాయి దశరథ్ మాదిగ, పంది లింగం, మాదిగ గ్యార సురేష్ మాదిగ, గోపానీ భీమయ్య, పోలె పోగు మురళీమోహన్, మరియు గ్రామ పెద్దలు తైద పర్వతాలు, కోడూరు శ్రీశైలం, కోడూరు రాములు, కోడూరు నరసింహ, ఢిల్లీ ఆంజనేయులు, దోమ హరికుమార్, కర్రోళ్ల శివశంకర్, పంది రమేష, గంగపురం మహాలింగం, పోరండ్ల జంగయ్య, కర్రోళ్ల లింగం, కర్రోల్ల రమేష్, తర్ర మల్లేష్, గోపని చంద్రశేఖర్, సొంటే మల్లేష్, కర్రోళ్ల చెన్నయ్య, సొంటే చెన్నయ్య, పాల్గొన్నారు.

## కళ్యాణ మండపానికి ఎమ్మెల్సీ విరాళం



**కేశంపేట ఫిబ్రవరి 2 ప్రభాత వార్త** ప్రతి ఒక్కరూ భక్తి మార్గంలో నడవాలని దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు అని అన్నారు ఎమ్మెల్సీ నగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి . ఆదివారం కేశంపేట మండల పరిధిలోని తొమ్మిది రేకుల గ్రామంలోవశివ పార్వతుల దేవాలయంలో కల్యాణ మండపానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దేవాలయ ఆహ్వాన కమిటీ ఎమ్మెల్సీని సాదరంగా ఆహ్వానించి సన్మానించారు. అనంతరం ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి వేద పురోహుతుల మంత్రోచ్చరణాల మధ్య భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి కళ్యాణ మండప నిర్మాణానికి ఒక లక్ష 11 వేల రూపాయల భారీ విరాళం ప్రకటించారు.తొమ్మిది రేకుల గ్రామ మాజీ సర్పంచ్ సావిత్రి బాలరాజ్ గౌడ్ మాజీ ఎంపీటీసీ యాదయ్య మాజీఉప సర్పంచ్ రాంరెడ్డి, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు శేఖర్ పంతులు, పటాల క్రిష్ణ రెడ్డి, పంది నర్సిమా రెడ్డి, పోమాల్ పల్లి మాజీ సర్పంచ్ భూపాల్ రెడ్డి, కొత్తపేట సింగల్ విండో డైరెక్టర్ మధుసూదన్ గౌడ్ లింగంధన తెరాస నాయకులు తిరుపతి రెడ్డి, నాగిళ్ళ వెంకటేష్, నాగేళ్ల కృష్ణ మంగలి భాస్కర్ రాజశేఖర్, గోస్కె నరసింహులు, మల్లేష్ ఆంజనేయులు, కిషోర్, నాగేల్ల రాములు, పురుషోత్తం, కృష్ణారెడ్డి, శేఖర్ గౌడ్, నరసింహారెడ్డి నరేందర్ రెడ్డి గోష్క ఆంజనేయులు, లాలమోని నరసింహులు, అనిల్, సతీయ్య గౌడ్, పోగుల మల్లేష్,కుమార్, శేఖర్, మురళి శరథం చేరే శ్రీను, యాదగిరి, శ్రీనివాస్ గౌడ్, నరేందర్ రెడ్డి, మల్లేష్, రాములు, రంగయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎల్‌వోసీ అందజేసిన ఎమ్మెల్యే



ఎల్‌వోసి పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

**నవాబుపేట ఫిబ్రవరి 2,ప్రభాతవార్త :** మండల పరిధిలోని కుమ్మరిగూడ గ్రామానికి చెందిన గోపాల్ అనారోగ్యంతో నగరంలోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో మెరుగైన చికిత్స కోసం మూడులక్షల రూపాయల ఎల్‌వోసిని ఆదివారం చెవేళ్ళ ఎమ్మెల్యే కాలె యాదయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు. నిరుపేద అయిన గోపాల్ ఆర్థిక సహాయం కోసం ఎమ్మెల్యే యాదయ్య ద్వార సీఎం సహాయ నిధికోసం దరఖాస్తు చేసుకున్నారు. దీంతో స్పందించిన ఉన్నతాధికారులు అత్యవసర వేద్యసేవల కోసం ఎల్‌వోసిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర వైద్యసేవల కోసం ఎల్‌వోసీ ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. అదేవిధంగా దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారందరికి ముఖ్యమంత్రి సహయ నిధినుండి లక్షలాది రూపాయల సహాయం బాధితులకు అందున్నదని అన్నారు. ఈ విషయంలో స్వయంగా సీఎం కార్యాలయానికి వెళ్ళి నిధులను మంజూరీ చేయిస్తున్నాని చెప్పారు. ఈ యూపథ్యంలో నియోజక వర్గంలోని అనేకమందికి ఆర్థిక సహాయం అందుతున్నదని తెలిపారు. ఈ రార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## కాళేశ్వరం ఫియాస్కో నివేదికల ఆధారంగా రాసిందే!

**చిక్కడపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** సీనియర్ జర్నలిస్ట్ రేమిల్ల అవధాని రచించిన 'ది కాళేశ్వరం ఫియాస్కో : ఎ టేల్ అఫ్ గ్రీడ్ అండ్ నెగ్లిజెన్స్' పుస్తకం వాస్తవాలు, నివేదికలు ఆధారంగా రాసిందేనని వక్తలు చెప్పారు. కాళేశ్వరం ఫియాస్కో పుస్తకాన్ని ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలం గాణ అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి,ఎంఎల్‌సి ఎం.కోదండరాం, ప్రొఫెసర్ జయధీర్ తిరుమలరావు ఆవిష్కరించారు.ప్రధాన వక్తగా పాల్గొన్న ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ ఆ ప్రాజెక్టు కట్టేటప్పుడు దానిని సందర్శించడానికి తనను అనుమతించలేదని ఏమన్నా సందేహాలువస్తే వాటిని నివారించుకునే అవకాశాలు ఇవ్వలేదన్నారు. పుస్తకంలో అతిశయోక్తులులేవని,ఉన్నది ఉన్నట్టు గా నివేదికల ఆధారంగా సమాచారాన్ని అంతటని ఒకచోట సమకూర్చారని ఆయన వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్వాపరాలు తెలియాలంటే ఈ పుస్తకం చదవాలని ఆయన సూచించారు.పుస్తక ఆవిష్కర్త శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రాజెక్టు కట్టినప్పుడు అధికారులు ఇంజనీర్లు కేవలం సంత కాలు పెట్టారు తప్పిస్తే తమకు బాధ్యత లేనట్టు వ్యవహరించారని వ్యాఖ్యా నించారు. ఈ విషయాలను వారు పి. సి. ఘోష్ కమిషన్ ముందు ఒప్పుకుంటున్నారని, ఇందుకు బాధ్యులైన అందరూ తాము చేసిన తప్పుకు పరిహారం చెల్లించవలసిందేనని ఆయన అభిప్రాయపడ్డారు.



సమావేశంలో ముఖ్య జుతిథిగా పాల్గొని మాట్లాడుతున్న నల్ల మల్లారెడ్డి

## కాలనీ పరిరక్షణ కొరకు ఐక్యతతో కృషి చేద్దాం

### వ్యవస్థాపక అధ్యక్షుడు మల్లారెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 2, ప్రభాత వార్త:** దివ్యానగర్ ప్లాట్స్,ఇండ్ల సముదాయాల పరిరక్షణకు అసోసియేషన్ సభ్యులు ఐకమత్యంతో కృషి చేయాలని వ్యవస్థాపక అధ్యక్షుడు నల్ల మల్లారెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ కాచవాని సింగారం దివ్యానగర్‌లో ఆదివారం దివ్యానగర్ ప్లాట్స్ ఇండ్ల సముదాయాల ఓనర్స్ అసోసియేషన్ సభ్యుల సమావేశం అధ్యక్షుడు సంపత్ రెడ్డి అధ్యతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మల్లారెడ్డి పాల్గొని మాట్లాడుతూ దివ్యానగర్ కాలనీ వాసుల పరిరక్షణకు సభ్యులు ఐక్యతతో ఉండి హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని అన్నారు. అసోసియేషన్ అధ్యక్షుడు సంపత్ రెడ్డి మాట్లాడుతూ కాలనీ చుట్టూ ఉన్న ప్రహారిగోడ ఏర్పాటుకు హైడ్రాను కలిసి వివరించాలని అన్నారు. జనాలు నివాసాలు ఉన్న ఇండ్ల చుట్టూ ఉన్న ప్రహారిగోడను హైడ్రా అధికారులు ఏకపక్షంగా కూల్చివేయడం జరిగిందని అన్నారు. కాలనీవాసులు ఐక్యతతో ఉండి సమస్యను హైడ్రాకు వివరించి న్యాయం పొందుదామని అన్నారు. కాలనీలో మన మధ్యన ఉంటూ కొన్ని దుష్టశక్తులు చేసిన కుట్రకు అందరం ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు అందజేత




విజేతలకు బహుమతులు అందజేస్తున్న బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** తాండూరు మండలం కరన్‌కోట్‌లో డాక్టర్ వికాస్ స్మారక క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్యతిథిగా స్థానిక ఎమ్మెల్యే సోదరుడు బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడలు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు, సహనాన్ని, టీమ్ వర్క్‌ను, క్రమశిక్షణను నేర్పిస్తాయని అన్నారు. ఈ పోటీల్లో విజేతలైన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ పోటీలను అద్భుతంగా నిర్వహించిన నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. క్రీడలు కేవలం గెలుపోటములు కోసం కాకుండా, మానసిక ఆరోగ్యాన్ని, శారీరక దృఢత్వాన్ని పెంపొందించేందుకు ఉపయోగపడతాయన్నారు. అందరూ క్రీడలను ప్రోత్సహించి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి సహకరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీసీఐ జీఎం శరత్‌చంద్ర, రాజ్‌కుమార్, శరణప్ప, నర్స్యయ్యగౌడ్, అనిల్,సునీల్, జర్నప్ప, శివకుమార్ పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా అనిల్ కుమార్ చారి

**మెహిదీపట్నం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా కార్వాన్ నియోజకవర్గానికి చెందిన వై.అనిల్ కుమార్ చారి నియమితులైనారు. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, హైదరాబాద్ పార్లమెంటు పరిశీలకులు గంగిడి మనోహర్ రెడ్డి ఆయనకు రాష్ట్ర పార్టీ కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన వై. అనిల్ కుమార్ చారి మాట్లా డుతూ... తనపై నమ్మకముంచి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా నియమించిన పార్టీ అధినాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తీసుకునే నిర్ణయాలను తూచా తప్పకుండా పాటిస్తూ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన నాయకులు పాండు యాదవ్, డిజ్వర్ సింగ్, ఆకుల గోవర్ధన్ రావులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## బాగ్‌లింగంపల్లిలో బడ్జెట్ ప్రతుల దగ్ధం

**చిక్కడపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ఉపాధి కల్పనకై నిధులు కేటాయించకుండా నిరుద్యోగ యువతను మోసం చేసిందని డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు కోట రమేష్, ఆనగంటి వెంకటేష్ అన్నారు. భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డివైఎఫ్ఐ) హైదరాబాద్ సెంట్రల్ సిటి కమిటీ అధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రజా,యువజన వ్యతిరేక బడ్జెట్ కు నిరసనగా బాగ్ లింగంపల్లి లో కేంద్ర బడ్జెట్ ప్రతులను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ యువజన, విద్యార్థి వ్యతిరేక బడ్జెట్ అని అన్నారు. కార్పొరేట్లకు అనుకూలంగా ఈ బడ్జెట్‌ను పెట్టారని కార్పోరేట్లకు రాయితీలు ఇస్తూ పేదప్రజలపై భారాలు మోపేవిధంగా తీర్చిదిద్దారని అన్నారు. ఉపాధి కల్పన కోసం నిర్దిష్టమైన చర్యలు ప్రతిపాదించలేదని, విద్య, వైద్యం, ఉద్యోగకల్పన రంగంలో ప్రతిపాదనలు లేవని,మోదీ ప్రభుత్వ గత పదేళ్లకాలంలో ఉద్యోగాల కల్పనే లేదని అన్నారు.చిన్న మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహిస్తామని చెబుతున్న కేంద్రప్రభుత్వం ఎలాంటి రాయితీలును ప్రకటించలేదు. మొత్తం బడ్జెట్ లో నిరుద్యోగం అనే పదాన్నే ప్రస్తావించకపోవడం దేశంలో యువతను విస్మరించిందని అన్నారు.దేశంలో ఎన్నికలు జరిగే రాష్ట్రాలకు మాత్రమే బడ్జెట్ లో ఎక్కువ నిధులు కేటాయించి మిగతా రాష్ట్రాలకు మొండి చేయి చూపిందన్నారు. రాష్ట్ర విభజనలో ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చకుండా నిధులు కేటాయించకుండా రాష్ట్రాన్ని పూర్తిగా నిరక్ష్యం చేస్తుందన్నారు. రాష్ట్రం నుండి 8 మంది బిజెపి ఎంపిలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా రాష్ట్రానికి నిధులు రాబట్టంలో పూర్తిగా విఫలం చెందారని అన్నారు.కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ను సవరించి ఉద్యోగాల కల్పనకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో డివైఎఫ్ఐ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దామెర్ల హాష్మీబాబు, ఎండి జావిద్,జిల్లా నాయకులు క్రాంతి, రాజయ్య, దేవేందర్, జావిద్,మహేష్, కార్తీక్ పాల్గొన్నారు.



## ఆడ పిల్ల పుడితే ఆ ఇంటికి మహాలక్ష్మీ వచ్చినట్టే..

### సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీరామ్ రెడ్డి

**షాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** ఇంట్లో ఆడపిల్ల పుడితే ఆ ఇంటికి మహాలక్షి ్మ వచ్చినట్లేనని సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీ రామ్ రెడ్డి అన్నారు. షాబాద్ మండల పరిధిలోని తిరుమలాపూర్ గ్రామంలో పుట్టిన ఓ ఆడ శిశువు తల్లిదండ్రులు కడుమూరు మహేందర్ ప్రశాంతికి ఆదివారం ఆయన ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడబిడ్డల సంక్షేమం కోసం ప్రోత్సాహంగా ఉండేందుకు తిరుమలాపురం గ్రామంలో పుట్టిన ఆడ శిశువు తల్లిదండ్రులకు రూ.5.211 ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 18 మంది ఆడపిల్లల తల్లిదండ్రులకు తాను ఆర్థిక సహాయం చేసినట్లు వెల్లడించాడు. ఆడపిల్లలను మగపిల్లలతో సమానంగా పెంచాలని ఆయన సూచించారు. నేడు అని రంగాల్లో ఆడవాళ్ల రాణిస్తున్నారని, వారికి అండగా ఉంటూ ప్రోత్సహిస్తే ఎన్నో అద్భుతమైన విజయాలు సాధిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కడుమూరి సత్తయ్య, రవికుమార్, దేవేందర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, మల్లేష్, మహేందర్, రాములు, రాజు, బందయ్య, శ్రీనివాస్, సత్తమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యతో ఉండి ఉద్యమించాలి: న్యాయవాది జుబేద్ అక్రం

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 2,ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ కొర్రెముల రెవెన్యూ పరిధిలోని ఏకశిలా నగర్‌లో ప్లాట్ల యాజమానులు అందరు అసోసియేషన్ పట్ల విశ్వాసంతో ఉండి తమ ప్లాట్ల పరిరక్షణకు తోడ్పటునందించాలని నాయ్యవాది జుబేద్ అక్రం త్నారు. కొర్రెముల పరిధిలోని ఏకశిలా నగర్‌లో ఆదివారం ప్లాట్ల ఓనర్స్ సమావేశమయ్యారు. నాయ్యపరంగా చట్టబద్ధం గా అన్ని హక్కులు తమవైపే ఉన్నాయని ప్లాట్ల యాజమానులు ఇండ్లు నిర్మించుకునేందుకు ముందుకు రావాలని అన్నారు. ఇంటి పర్మిషన్‌లు పొందేందుకు అతి త్వరలోనే మున్సిపల్ కమిషనర్‌ను కలిసి సమస్యను వివరించి న్యాయం పొందుదామని అన్నారు. ఏకశిలా నగర్ ప్లాట్స్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అందరు ఐక్యతో ఉండి ఉద్యమించాలని అన్నారు. తమ పోరాటం తుది దశలో ఉన్నందున ప్లాట్ ఓనర్స్ అందరు వారం వారం జరిగే సమావేశాలకు హాజరుకావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు చెర్కు శివారెడ్డి, వెంకటేశ్, శ్రీనివాస్, శ్రీరాములు, న్యాయవాద్ది ప్రభు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలలో స్నేహభావం పెంపొందించాలి



క్రీడాకారులకు జెర్సీలు అందజేస్తున్న శివశంకర్‌గౌడ్

**కొత్తూర్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** తిమ్మాపూర్‌లో నిర్వహిస్తున్న టీపీఎల్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌లో కాంగ్రెస్ పార్టీ కొత్తూర్ మండల యూత్ అధ్యక్షులు వన్నాడ శివశంకర్‌గౌడ్ పాల్గొని జట్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే తిమ్మాపూర్ స్టేషన్ జట్టు సభ్యులకు జెర్సీలు అందజేసి తన ఉదారతను చాటుకున్నారు. కొత్తూర్ పురపాలికలోని తిమ్మాపూర్‌లో ఆదివారం స్థానిక కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ రవీందర్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తిమ్మాపూర్ టీపీఎల్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌లో స్టేషన్ తిమ్మాపూర్ యువకులు క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొన్నారు. వారికి కొత్తూర్ మండలం కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు శివశంకర్‌గౌడ్ యువకులకు జెర్సీలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని క్రీడాకారులకు సూచించారు. సాధ్యమైనంత వరకు గెలుపు కోసమే ప్రతి ఒక్కరు శ్రమించాలని అలా శ్రమించినప్పుడే ఎంతటి ఆసాధ్యమైన సాధ్యం చేసుకోవచ్చని క్రీడాకారులకు దిశనిర్దేశించారు. క్రీడల ద్వారా సమాజంలో స్నేహభావం, మానవత్వం పెంపొందుతాయన్నారు. ఈటోర్నమెంట్‌లో పలు గ్రామాల యువకులు ఉత్సాహంగా పాల్గొంటుండగా యువతకు సహకరించేందుకు శివశంకర్‌గౌడ్ చేసిన ప్రోత్సాహానికి క్రీడాభిమానుల నుంచి ప్రశంసలు పొందారు.

## చార్మినార్‌ను తిలకించిన

## ప్రముఖ ఆంగ్ల గాయకులు గిటారిస్ట్ ఎడ్ షీరన్

**చార్మినార్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** చారిత్రక చార్మినార్‌ను ఆదివారం ఇంగ్లాండుకు చెందిన ప్రముఖ ఆంగ్ల గాయకులు,రచయిత,గిటారిస్ట్ ఎడ్.షీరన్ తిలకించారు. ఆదివారం ఉదయం పన్నెండున్నర గంటల సమయంలో గిటారిస్ట్ ఎడ్.షీరన్ చార్మినార్‌ను తిలకించటానికి వచ్చారు. అద్భుతమైన చార్మినార్‌ను తిలకించి ఆయన ఎంతో అనుభూతికి లోనయ్యారు. చార్మినార్ ఆవరణలో షీరన్ ఫోటోలు దిగారు.కాగా చార్మినార్‌ను తిలకించటానికి వచ్చిన పర్యాటకులు ఆంగ్ల గాయకులు, గిటారిస్ట్ షీరన్‌ను చూడటానికి వచ్చారు. హైదరాబాద్ పాతబస్తీకి ప్రముఖ ఆంగ్ల గాయకుడు,గిటారిస్ట్ ఎడ్.షీరన్ వచ్చిన సందర్భంగా చార్మినార్ పరిసర ప్రాంతాలలో చార్మినార్ సిఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పోలీసులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

## 'బృందావన్ కాలనీలో స్వచ్ఛ భారత్'

**మైలార్‌దేవ్‌పల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని బృందావన్ కాలనీలో ఆదివారం నిర్వహించిన స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంఛార్జి,మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసర ప్రాంతాలను పరి శుభ్రంగా ఉంచు కోవలసిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాండు యాదవ్,రావుల భాస్కర్, కొవ్వకుల బాబు, టి.చిన్న, శివరాజు, ఎ.శంకర్ రెడ్డి, అమర్, రమేష్‌రెడ్డి, ఉత్తమ్, జిహెచ్ఎంసి శానిటేషన్ సూపర్ వైజర్ సామేష్, పారిశుద్ధ్యం సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ చైర్మన్ వైస్ చైర్మన్లకు ఘనంగా సన్మానం



మున్సిపల్ మాజీ చైర్మన్ కొండల్ రెడ్డిని శాలువా కప్పి సత్కరించిన దృశ్యం

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 2,ప్రభాతవార్త:** పోచారం మున్సిపల్ అన్నోజిగూడ సూర్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మాజీ మున్సిపల్ చైర్మన్ కొండల్ రెడ్డితో పాటు వైస్ చైర్మన్ రెడ్యానాయక్‌లు తమ పదవీ కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అన్నోజిగూడలోని యాదాద్రీ ఆక్సిజన్ పార్కు వద్ద సూర్య యూత్ అసోసియేషన్ సభ్యులు ఇటీవల పదవీ కాలం చేసుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్ కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, మాజీ కౌన్సిలర్ భర్త నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్‌లను అసోసియేషన్ సభ్యులు శాలువా కప్పి మెమెంటోలు అందజేశారు. చైర్మన్‌గా కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ రెడ్యానాయక్‌లు అయిదేండ్లు పదవీ కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా సభ్యులు సన్మాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ చైర్మన్ కొండల్ రెడ్డి మాట్లాడుతూ సూర్య అసోసియేషన్ సభ్యుల సహకారంతో తాను రాజకీయాల్లో రాణించినట్లు తెలిపారు. మున్సిపల్ అభివృద్ధిలో అసోసియేషన్ సభ్యుల ప్రోత్సహం ఏనలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోయపల్లి సత్తిరెడ్డి, యంజాల బాస్కర్ గౌడ్, కేఎం. రెడ్డి, జితేందర్ నాయక్, శివాజీ ముదిరాజ్, బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అత్తింటి వేధింపులు భరించలేక వివాహిత ఆత్మహత్య

**ఉప్పల్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** అత్తింటి వేధింపులు భరించలేక ఒక యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం, సీతారాంపురం గ్రామానికి చెందిన రవళి(25)కి మోత్కూరు మండలం, పాటిమట్ల గ్రామానికి చెందిన రాజ శేఖర్‌రెడ్డితో 2019తో వివాహం జరిగింది. పెళ్లయిన మూడునెలల నుంచే భర్త, అత్త,మామ, ఆడబిడ్డల వేధింపులు రవళికి ఎక్కువైనట్లు బంధువులు తెలిపారు.అనంతరం హైదరాబాద్‌కువచ్చి ఉప్పల్ చిలుకానగర్‌లో నివాసం ఉంటున్నాడు.వీరికి సాత్విక(5), పునర్విక (3) ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఏడాది క్రితం భార్య, పిల్లలను వదిలేసి రాజశేఖర్‌రెడ్డి ఇంటి నుంచి వెళ్లి పోయినట్లు తెలిపారు. దీంతో పిల్లకు అధార్ కార్డు కూడా లేదని వారు వాపోయారు. బిటెక్ చదివిన రవళి చిలుకానగర్‌లో స్కూల్ టీచర్‌గా పని చేస్తుందని, భర్త వదిలి వెళ్లిపోవడం, పిల్లలు అధార్ కార్డు లేకపోవడంతో స్కూల్ పిల్లకు ఆడ్మిషన్ ఇవ్వలేదని వారు పేర్కొన్నారు. భర్త ఆచూకీ తెలుసుకుని పిల్లలను భర్త వద్ద వదిలివేసి వచ్చింది. దీంతో భర్త కుటుంబం నుంచి రవళికి వేధింపులు ఎక్కువ అయినట్లు తెలిపారు. గత శనివారం నగరంలోని ఒక పంక్షన్‌కు వచ్చిన రవళి అత్త, మామలు రవళి ఇంటికి వెళ్లినట్లు తెలిపారు. అదే రోజు రాత్రి వారు వెళ్లిన తర్వాత ఆమె గుర్తు తెలియని విషం సేవించిందని, దీంతో ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. రవళి ఆమె భర్త, అత్త, మామ వేధించడం వల్లే పురుగులు మందు సేవించి ఆత్మహత్య చేసుకుందని బందువులు పేర్కొన్నారు. మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఉప్పల్ భగాయత్‌లో పరుపుల కంపెనీలో అగ్ని ప్రమాదం

**ఉప్పల్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** ఉప్పల్ భగాయత్‌లో నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన పరుపుల కంపెనీలో అగ్నిప్రమాదం సంభవించింది.దీంతో అక్కడే పనిచేస్తున్న పలువురు కార్మికులు గమనించి తప్పించు కున్నారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పల్ భగాయత్‌లోని మర్ఫీ పరుపుల కంపెనీలో భారీ షెడ్డు ఏర్పాటుచేసి అందు లో పరుపులు తయారు చేస్తున్నారు. ఆదివారం మధ్యాహ్నం సమయంలో పరుపుల కంపెనీ నుంచి మంటలు రావడంతో స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఎస్ఐ ఎలక్షన్‌రెడ్డి అక్కడికి చేరుకుని జిహెచ్ఎంసి డిజాస్టర్ టీమ్‌తో కలిసి మంటలు ఆర్పివేశారు. కార్మికులు పనిచేస్తున్న సమయంలోనే వెనుక వైపు నుంచి మంటలు చెలరేగినట్లు తెలిపారు. ఫైర్‌సేఫ్టీ అధికారి శ్రీధర్ ఆధ్వర్యంలో అగ్నిమాపక సిబ్బంది సుమారు రెండు గంటలు శ్రమించి మంటలు ఆర్పివేశారు.

## పాతబస్తీ కిషన్‌బాగ్ కిరాణాషాపులో...

**చార్మినార్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** పాతబస్తీలోని ఓ కిరాణాషాపులో శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత అగ్నిప్రమాదం జరిగిన సంఘటన బహదూర్‌పుర పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ రఘునాథ్ కథ నం ప్రకారం... కిషన్‌బాగ్ చౌరస్తాలో జావిద్ అహ్మద్‌కు నాలుగు అంత స్థుల భవనం ఉంది. భవనంలో జావిద్ అహ్మద్ కిరాణా షాపును నిర్వ హిస్తున్నాడు.షాపులో పెద్దఎత్తున పలురకాల సామానులు నిల్వ ఉన్నాయి. శనివారం అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో ప్రమాదవశాత్తు కిరాణా షాపు నుంచి మంటలు లేచాయి. పొగలు వ్యాపించటంతో స్థానికులు బహదూర్ పుర పోలీసులకు ఫిర్యాదు చేశారు.పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని అగ్నిమాపక దళాలను రప్పించి మంటలను ఆర్పివేశారు.

## మహిళ అదృశ్యం..

**జీడిమెట్ల, ఫిబ్రవరి 2,ప్రభాతవార్త :** ఇంటి నుండి బయటికి వెళ్ళిన ఓ మహిళ అదృశ్యమైన సంఘటన సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రస్మి ఆనంద్ (26)కు 10 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. ఆమెకు ముగ్గురు ఆడపిల్లలు. వారు ఒరిస్సాలో నివాసం ఉండేవారు. గత కొద్దిరోజులుగా భార్యభర్తలకు మనస్పర్థలు కావడంతో సూరారం పాండు బస్తీకి వచ్చింది. అప్పటి నుండి జీడిమెట్లలోని ఓ ప్రైవేట్ కంపెనీలో పని చేస్తుండేది. కాగా జనవరి 30వ తేదీన ఎప్పటిలాగానే ఉదయం 9 గంటలకు పనికి వెళ్తున్నా నని ఇంటి నుండి బయటకు వెళ్ళింది. ఎంతకు ఇంటికి తిరిగిరాకపోవడంతో ఆమె సోదరుడు తెలిసిన వారిని, బంధువులను, చుట్టుప్రక్కల వారిని అడిగిన ఆచూకి తెలియకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు.

# వీర్లపల్లి రూటే వేరు..

**ప్రగతికోసం అందరినీ కలుపుకుపోయే యత్నం**
**ప్రతిపక్షాలకు వినతిపత్రాలు ఇచ్చే అవకాశం**
**గతంలోనూ పలుమార్లు ఇదే ధోరణి**
**సీఎం కార్యాలయంలో స్పష్టంగా కనిపించిన కలుపుగోలుతనం**
**ప్రశంసలందుకుంటున్న ఎమ్మెల్యే శంకర్**

**షాద్‌నగర్, ప్రభాతవార్త, ఫిబ్రవరి 2 :** సీఎం వస్తున్నాడు అంటూ చాలు.. ప్రతిపక్షాలను అడ్డగోలుగా విమర్శించడం.. అరెస్టులు చేయడం.. కార్యక్రమాలకు దూరంగా ఉంచడం.. సాధారణంగా కనిపించే దృశ్యాలు.. కానీ వీర్లపల్లి శంకర్ ఎమ్మెల్యే అయ్యాక అది అయ్యింది అదృశ్యం.. గతంలో ఇందుకు పలు ఉదాహరణలు కనిపిస్తుండగా, తాజాగా సీఎం రేవంత్ రెడ్డి మొగిలిగిద్ద పర్యటనలోనూ ఇది స్పష్టంగా కనిపించింది. ప్రతి నోటా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తీరుపట్ల ప్రశంస వినిపించింది. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఆయా పార్టీల నాయకులు కూడా కలిసే అవకాశం నియోజకవర్గ అభివృద్ధి విషయంలో సూచనలు, సలహాలు, వినతిపత్రాలు ఇప్పించే కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు. ఎమ్మెల్యేగా అధికారం చేపట్టాక గతంలోనూ, వర్తమానంలోనూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అడుగులను ఒక్కసారి పరిశీలిస్తే..

**అందరూ మనవాళ్లే**

ఎన్నికలప్పుడు కొట్టాడుకుంటా..తిట్టుకుంటాం.. కానీ ఎన్నికలు అయ్యాక ప్రగతి గురించి ఆలోచించాలి.. గొడవలు మర్చిపోవాలి.. ఇది ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట. దీనిని మాటగానే కాకుండా బాటగా కూడా ఆచరించి చూపించారు. ఆయన అధికారంలోకి సాధారణ బదిలీలు తప్ప ఏ అధికారిని కూడా పట్టుబట్టి బదిలీ చేయలేదు. ప్రతిపక్షాలను టార్గెట్ చేయలేదు. పైపెచ్చు చాలా విషయాల్లో ప్రతిపక్షాలను కలుపుకొని ముందుకు సాగారు. పాత జాతీయ రహదారి విస్తరణ సందర్భంగా విస్తరణకు సహకరించాలని వ్యాపారులను కోరే క్రమంలో ఆయన ప్రతిపక్ష నాయకులను కూడా తనతో పాటు తీసుకెళ్లి మాట్లాడారు. అదేవిధంగా లింగారెడ్డిగూడ వద్ద పాటు కాలువ ఆక్రమణ సందర్భంగా మాజీ ఎమ్మెల్యేలు బక్కని నర్సింహులు, బీష్వ కిష్టయ్యల కోరిన వెంటనే సంఘటనా స్థలానికి నేరుగా వెళ్లి అధికారులను పిలిపించి పరిస్థితిని చక్కదిద్దారు. పురపాలికలో చైర్మన్ సహ అధికశాతం మంది బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఉన్నప్పటికీ వారికి సహకరించే విషమంలో ఏమాత్రం వెనకడుగు వేయలేదు. కలిసి పని చేసుకుందామని ప్రతి సమావేశంలో వారికి చెప్పడమే కాకుండా నిధుల మంజూరు విషయంలో వారి తరుపున ప్రభుత్వాతానికి ప్రతిపాదనలు పంపారు. అందరు కలిసికట్టుగా పనిచేస్తేనే ప్రగతి ఉంటుందని, లేదంటే ఇరుపక్షాల మధ్య ఉండే గొడవలు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తాయని ఆయన తరచూ చెబుతుండడం విశేషం.

**ఇక వర్తమానంలోకి వస్తే..**

అందరూ ఆహ్వానితులే..ముఖ్యమంత్రి కార్యక్రమం అంటే కేవలం పార్టీ కార్యక్రమం కాదని, పార్టీలకతీతంగా అందరూ కార్యక్రమానికి హాజరు కావాలని ఆయన ఆహ్వానించడం విశేషం. ఈ క్రమంలోనే బీజేపీకి చెందిన అందె బాబయ్య, కమ్యూనిస్టు నాయకుడు ఎన్.రాజు, తదితరులు గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు, టీడీపీకి చెందిన మఠం శశిధర్ లాంటి వివిధ పార్టీల నాయకులు శుక్రవారం జరిగిన పర్యటనలో ముఖ్యమంత్రిని కలుసుకున్నారు. కొందరు సీఎంకు వినతిపత్రాలు కూడా అందజేశారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దగ్గరుండి వారిని సీఎంకు పరిచయం చేశారు. సీఎం పర్యటనను అడ్డుకుంటామంటూ హెచ్చరికలు చేసిన కొంతమంది ఇతర పార్టీల నాయకులను మినహాయిస్తే ఎవరిని కూడా సీఎం రాకముందు పోలీసులు అదుపులోకి తీసుకోలేదు. దీనికి కారణం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్. మామూలుగా సీఎం వస్తున్నారంటే ఇతర పార్టీల నాయకులను పోలీసులు దూరంగా ఉంచుతారు. కార్యక్రమం దరిదాపుల్లోకి కూడా రానివ్వరు. కానీ ఎమ్మెల్యే తర్వాత ఇతర పార్టీల నాయకులు ఏకంగా నేరుగా వెళ్లి ముఖ్యమంత్రిని కలిశారు. దీనితో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కొత్త సంప్రదాయానికి తెరతీశారని స్థానికులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. శంకరన్న రూటే వేరు అంటూ అభినందిస్తుండడం విశేషం.



యాచారంలో కేంద్రం దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న సిపిఎం పార్టీ నాయకులు

## యాచారంలో కేంద్రం బడ్జెట్ నిరసన

**యాచారం ఫిబ్రవరి 2 ప్రభాతవార్త..** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజావ్యతిరేక బడ్జెట్ ను వ్యతిరేకిస్తూ యాచారం మండల కేంద్రంలో సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యం లో నిరసన వ్యక్తం చేస్తూ కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ ను ఆదివారం దహనం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయకులు మాట్లాడుతూ.. బడ్జెట్లో పేదల సంక్షేమ విస్మరించారని ఆవేదన వ్యక్తం చేశారు.పేదల ఆదుకోవడంలో కేంద్ర ప్రభు త్వం విఫలమయ్యిందని తూతూ మంత్రంగా బడ్జెట్ ప్రవేశపె ట్టారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి యాదయ్య ,మండల కార్యదర్శి ఆల్లంపల్లి నరసింహ, జిల్లా కమిటీ సభ్యులు పి అంజయ్య మండల కార్యదర్శి వర్గ సభ్యులు బ్రహ్మయ్య, జంగయ్య,చందు నాయక్ , మండల కమిటీ సభ్యులు, కావలి జగన్, ఎం జె వినోద్, జంగయ్య, లాజర్, విప్లవ్ కుమార్, బాలరాజ్, మోనిక, మహిళా సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ఉమా, మాస్కు అరుణ,సిపిఎం పార్టీ వివిధ గ్రామ శాఖ కార్యదర్శులు కార్యకర్తలు, సానుభూతిపరులు తదితరులు పాల్గొన్నారు..

## ఏపిఎల్ సిజన్ 5 ప్రారంభించిన అభిషేక్‌రెడ్డి



ఏపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమంలో పాల్గొన్న మల్ రెడ్డి అభిషేక్, రెడ్డి రాచర్ల వెంకటేశ్వర్లు గ్రామస్తులు ఊరికే

**యాచారం ఫిబ్రవరి 2 ప్రభాతవార్త..** యాచారం మండల పరిధిలోని అయ్యవారిగూడ గ్రామంలో అయ్యవారిగూడెం ప్రీమియర్ లీగ్ సీజన్ 5 ని మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు,మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి తో కలిసి ఆదివారం ప్రారంభించారు. అయ్యవారి గూడ గ్రామ ప్రభుత్వ ఉద్యోగస్తులు, రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోలమోని రామకృష్ణ యాదవ్, మాజీ ఉప సర్పంచ్ నక్క మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఐపీఎల్ సీజన్ 5 కార్యక్రమాన్ని రాచర్ల వెంకటేశ్వర్లు,మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నారు. ఈ సందర్భగా అభిషేక్ రెడ్డి మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తూ శారీరక దారుణ్యాన్ని పెంపొందిస్తాయన్నారు. క్రీడలతో ఐక్యత పెరిగి నూతన ఉత్సాహం పెంపొందుతుందన్నారు. క్రీడల విషయంలో తన దృష్టికి ఏదైనా తీసుకొస్తే తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాళ్ల బాలశివుడు,యాచారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పాశం జయ ప్రకాష్,ఎల్మటి వెంకట్ రెడ్డి,భరత్ రెడ్డి ,లింగం, శేఖర్, కార్తీక్, నిషాంత్, ఆయాన్,గ్రామ మాజీ ఉపసర్పంచ్ నక్క మహేందర్, కెప్టెన్ లు నరసింహ, శ్రీనివాస్, శివరాజ్,మురళీ,కరుణాకర్ రెడ్డి, బుగ్గ రాములు గ్రామస్తులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష డప్పులు వేల గొంతులు కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందించడం శుభ పరిణామం



**కుల్కచర్ల, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త:** లక్ష డప్పులు వేల గొంతులు కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందించడం శుభ పరిణామం అని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్ మాదిగ మండల దళిత యువశక్తి అధ్యక్షుడు కర్రె భరత్ కుమార్ అన్నారు. ఆదివారం కల్కచెర్ల మండల పరిధిలోని ఘనపూర్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఘనపూర్ గ్రామానికి చెందిన ల్యాగల చంద్రయ్య 3000 రూపాయలు, టీఎస్పీడీసీఎల్ గజ్జి కృష్ణ 6000 రూపాయలు కార్యక్రమం విజయవంతానికి అందజేశారని వారు తెలిపారు. స్వచ్ఛందంగా జరగబోయే ఈ కార్యక్రమానికి సహాయం అందించాలని ఈ సందర్భంగా వారు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జంబు వెంకటయ్య, ఏపీఎం గుండుమల్ల బంద్యయ్య, నాగని బిచ్చన్న, డబ్బులు సురేష్, ఎం వెంకటయ్య, ఉపాధ్యక్షుడు దుల్ల కాడి మొగులయ్య, లింగంపల్లి వెంకట్, ల్యగల చంద్రయ్య కుటుంబ సభ్యులు, గజ్జి కృష్ణ కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాలు అభివృద్ధి

### జిల్లా కార్యవర్గ సభ్యులు సందీప్‌కుమార్



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న సందీప్

**పెద్దేముల్, పిబ్రవరి 2, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని బిజేపి జిల్లా కార్యవర్గసభ్యులు సందీప్‌కుమార్ అన్నారు. ఆదివారం పెద్దేముల్ మండలం మంబాపూర్‌లో యంపి నిధులతో సీసీ రొడ్డు పనులను ప్రారంభోత్స వం చేశారు. ఈ సందర్బంగా సందీప్‌కుమార్ మాట్లాడుతూ దేశంలో గ్రామాలన్ని ప్రధానమంత్రి నరేంద్రమోడి నేతృత్వంలోనే అభివృద్ధి చెందుతున్నాయని గుర్తుచేశారు. కేంద్రప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సుస్థిర పాలన అందించడం బిజేపికే సాధ్యమని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో భూత్ అధ్యక్షుడు నరేందర్, సీనియర్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, దస్థప్ప, దాసు, భీమప్ప, వహీద్ తదితరులు పాల్గొన్నారు.

# 7 నుంచి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

**వెల్జాల్‌లో భారీగా ఏర్పాట్లు**
**ఐదు కోట్లతో పలు అభివృద్ధి పనులు**
**ఆలయ అభివృద్ధికి మరింత కృషి.. శ్రీనివాస్ మూర్తి**



సర్వంగ సుందరంగా తీర్చిన దేవాలయం

**తలకొండపల్లి ఫిబ్రవరి 2 :ప్రభాతవార్త;** వెల్జాల్‌లోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో సుందరీకరణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. రాష్ట్రం లోనే యాదగిరిగుట్ట నరసింహస్వామి ఆలయం తర్వాత మరో దేవాలయంగా తీర్చిదిద్దారు. ఈ దేవాలయ ప్రధాన ధర్మకర్తలు శ్రీ గూడా యాదగిరి నరసింహ శర్మ, గూడ శ్రీనివాస మూర్తిలా ప్రోత్బలంతో గ్రామస్తులు అందరూ దేవాలయాన్ని అభివృద్ధి చేసేం దుకు పూనుకొని సుమారు ఐదు కోట్ల రూపాయల పైచిలుకు నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ దేవాలయం అభివృద్ధి కోసం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, 10 లక్షల రూపాయల నిధులు, అప్పటి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ 5 లక్షలు, మాజీ ఎంపీ పోతుగంటి రాములు 5లక్షలు, మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ 5 లక్షలు, సొంతంగా మరో ఐదు లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. వీరితోపాటు వెల్జాల్ గ్రామానికి చెందిన పలువురు దాతలు మరియు చుట్టుపక్కల గ్రామాల పలువురి సహాయ సహకారాలతో సుమారు5 కోట్ల రూపాయల నిధులు సమీ కరించి పలు అభివృద్ధి పనులు పూర్తి చేసి చూడ ముచ్చటగా సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఈ దేవాలయం ముందు భాగంలో 55 ఫీట్లతో ఎత్తయిన ధ్వజస్తంభం నిర్మాణం పలురు భక్తులను ఆకర్షిస్తుంది. ఈ దేవాల యంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శన భాగ్యం కలగాలంటే భక్తులు కాలిన డకన పైకి చేరుకొని పెద్ద బండరాయి కింద ఉన్న దేవుని దర్శించుకోవడానికి అతి కష్టం పడవలసి వచ్చేది. ప్రస్తుతం ఆ బండరాయిని తీసివేసి స్వయంభుగా వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శనం చేసుకోవడం ఎంతో ఆనందదాయకమంటూ పలువురు భక్తులు చెప్పుండడం ఇక్కడి భక్తుల ఆనవాయితీగా కొనసాగుతుంది. ముఖ ద్వారం నుంచి గుట్ట పైకి వెళ్లేందుకు వాహనాలు సైతం వెళ్లే విధంగా పెద్ద ఎత్తున రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేశారు.

**13 రకాల విగ్రహాల ప్రతిష్టాపన**

ఈ దేవాలయంలో భక్తులను ఆకర్షించడానికి దర్శనం భాగ్యం కోసం వచ్చిన వారికి 13 రకాల విగ్రహాలను చూడముచ్చటగా అలంకారప్రాయంగా ఏర్పాటు చేశారు. శ్రీ మాలోల, పావని శ్రీ జ్వాల , శ్రీ క్రోడా, శ్రీ యోగానంద, శ్రీ చిత్రపట, శ్రీ అహోబిల ఉగ్ర నరసింహ, శ్రీకారంజ ,శ్రీ భార్గవ, ఆది శంకరాచార్య, శ్రీ మహాగణపతి, మహా సరస్వతి, శ్రీ సుబ్రహ్మణ్య స్వామి, శ్రీ ప్రహ్లాద, సమేత లక్ష్మీ నరసింహ స్వామి విగ్రహాలను సుందరంగా తీర్చిదిద్దారు.

**ఈనెల 7 నుంచి 9 వరకు బ్రహ్మోత్సవాలు**

ఈనెల 7 నుంచి 9 వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్టు ఆలయ ధర్మకర్తల మండలి శ్రీనివాసమూర్తి తెలిపారు. ఈనెల 7న గణపతి పూజ గోపూజ గజరోహణం రుద్విగ్రహణం కంకణ ధారణ పంచాంగ రాసిన మంట పారాలను, తీర్థ ప్రసాదరణ సాంస్కృతి కార్యక్రమాలు, 8న అభిషేకము పుష్పార్చన



దేవాలయంలో నరసింహస్వామి విగ్రహం



దేవాలయానికి ముఖ ద్వారం

నవగ్రహ మహా సుదర్శన హోమం బండ్లు తిప్పుట సాయంత్రం ఏడు గంటలకు ప్రవచనాలు 9న గణపతి ప్రార్థన గురువందనం మంటపపూజలు ఆలయ బలి పూర్ణాహుతి 11 గంటలకు కళ్యాణోత్సవం తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎక్సైజ్ మరియు పర్యాటకశాఖ మాతులు జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ ఎంపీ మల్లురవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, షాద్నగర్ ఎమ్మెల్యే శంకర్, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తోపాటు పలువురు మాజీ ఎమ్మెల్యేలు తాలూక నాయకులు హాజరవుతున్నారని ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు తెలిపారు.



లక్ష డప్పులు, వేల గొంతుకలు వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎంఆర్పిఎస్ నాయకులు

## లక్ష డప్పులు, వేల గొంతులు వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**దుద్యాల్,ఫిబ్రవరి 02, ప్రభాతవార్త:** దుద్యాల్ మండల పరిధిలోని నాజ్ ఖాన్ పల్లి గ్రామంలో ఎస్సీ వర్గీకరణ అమలుకై ఫిబ్రవరి 7న నిర్వహించ తలపెట్టిన లక్ష డప్పులు, వేల గొంతుకల వాల్ పోస్టర్ ౹ ఆవిష్కరించారు. భారీ సాంస్కృతిక ప్రదర్శన విజయవంతానికై ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఫిబ్రవరి 7న లక్ష డప్పులు, వేల గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, మాదిగలు పెద్ద ఎత్తున గ్రామాల నుండి తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా కార్యదర్శి ఆర్.అంజి మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు మల్కన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి మైలారం శ్రీ ౹ మాదిగ, కొడంగల్ కన్వీనర్ మధు మాదిగ, గ్రామస్తులు సురేష్ మాదిగ, కృష్ణ మాదిగ, కాశీనాథ్ మాదిగ, వెంకటేష్ మాదిగ, కృష్ణ మాదిగ, శ్రీను మాదిగ, శేఖరప్ప మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ కప్ ఛాంపియన్షిప్‌లో మండల విద్యార్థుల ప్రతిభ



**దుద్యాల్,ఫిబ్రవరి 02, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ ఇండోర్ స్టేడియం వేదికగా నిర్వహించిన ఎంపీ కప్ ఓపెన్ కరాటే అండ్ కుంగ్ ఫు ఛాంపియన్షిప్ లో దుద్యాల్ మండల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. కేజీబీవీ చెట్టుపల్లి తండా పాఠశాల విద్యార్థినిలు శిరీష, నికిత బంగారు పథకాలు సాధించారు. అనిత, శివాని, సోనాలి, ఆద్య వెండి పథకాలు నందిని, వైశాలి, గాయత్రి, మీనాక్షి రజత పథకాలు సాధించారు. జడ్పీహెచ్ఎస్ దుద్యాల్ పాఠశాల ౹ంచి అభినయశ్రీ బంగారు పతకము, సంధ్యారాణి, అక్షిత, రజత పతకాలు సాధించారు. హస్నాబాద్ నేతాజీ హై స్కూల్ విద్యార్థిని కే రిత్విక బంగారు పతకం సాధించారు. పథకాలు సాధించిన విద్యార్థులకు ఆయా పాఠశాల ఉపాధ్యాయులు ప్రశంసించారు.

## లక్ష డప్పులు, వేల గొంతుల ప్రదర్శనను విజయవంతం చేయాలి

**..యంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు కే.మల్లికార్జున్**

పెద్దేముల్, పిబ్రవరి 2, ప్రభాతవార్త: ఈ నెల 7న హైద్రాబాద్‌లో తలపెట్టిన లక్ష డప్పులు, వేల గొంతుల మహ ప్రదర్శనను విజయవంతం చేయాలని యంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్ పిలుపునిచ్చారు. ఆదివారం పెద్దేముల్ మండల కేంద్రంలో లక్ష డప్పులు, వేల గొంతుల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా మల్లికార్జున్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎస్‌సి వర్గీకరణను వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కమీషన్ల పేరుతో కాలయాపన చేయడం మానుకోవాలని అన్నారు. ఎస్‌సి వర్గీకరణ జరిగితేనే మనకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు లభిస్తాయని, అందుకు ప్రతిఒక్కరు కంకణ బద్దులై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యంఆర్‌పిఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి స్వామిదాసు,కార్యదర్శి హరిసుధన్, మండల అధ్యక్షుడు ఉమాశంకర్, ఉపాధ్యాక్షుడు కోడి క్రిష్ణ, యంఎస్‌పిఎస్ మండల ఇంచార్జ్ బాలు, గోపాల్, రాజు, శ్రీనివాస్, ప్రశాంత్, వెంకట్, పెంటన్న, రవి, లక్ష్మప్ప, వెంకటయ్య, ప్రసాద్, సీను, రత్నప్ప, సాంసన్, దేవదాస్, గోరెప్ప తదితరులు పాల్గొన్నారు.





మంత్రి ప్రభాకర్‌గౌడ్, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్‌లతో ముత్యాలుయాదవ్, రాధాకృష్ణ

## మంత్రి, టీపీసీసీ చీఫ్‌లను కలిసిన కాంగ్రెస్ నేతలు

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖల మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్, టీపీసీసీ అధ్యక్షులు-శాసనమండలి సభ్యులు బొమ్మ మహేశ్‌కుమార్‌గౌడ్‌లను ఆదివారం ఘట్‌కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్, ప్రధానకార్యదర్శి బర్ల రాధాకృష్ణలు కలిశారు. యాదాద్రిభువనగిరి జిల్లాలో నిర్వహించిన ఒకార్యక్రమానికి వెళ్తున్న పొన్నం, మహేశ్‌కుమార్‌లు బైపాస్ రహదారిలోని శ్రీవందన హోటల్ వద్ద కొద్ది సేపు ఆగారు. ఈసందర్భంగా మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యాలుయాదవ్, ప్రధానకార్యదర్శి రాధాకృష్ణలు వారిని కలిసి పార్టీ నిర్వహణ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను చర్చించారు.

## సాంకేతిక పరిజ్ఞానంతో నూతన ఆవిష్కరణలు



కేపీఆర్‌ఐటీలో హ్యాకథాన్‌లో పాల్గొన ్న అధ్యాపకులు, విద్యార్థులు

**ఘట్‌కేసర్, ఫి బ్రవరి 2, ప్రభాతవార్త:** విద్యార్థులు టెక్నాలజీతో నూతన ఆవిష్కరణలు చేయడానికి హ్యాకథాన్‌ను దోహదపడుతు ందని కేపీఆర్‌ఐటీ డైరక్టర్ సుధీర్‌ప్రేమ్‌కుమార్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఘణాపూర్‌లోని కొమ్మూరి ప్రతాపరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో స్మార్ట్ బ్రిడ్జ్ ఆధ్వర్యంలో నాస్‌కామ్ మద్దతుతో హ్యాకథాన్ కార్యక్రమం నిర్వహించారు. కేపీఆర్‌ఐటీ వైస్‌చైర్మన్ కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి, డైరక్టర్ సుధీర్‌ప్రేమ్‌కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ రవీంద్ర ఏక్లార్కర్, సీఓఈ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, స్మార్ట్ బ్రిడ్జ్ ప్రతినిధులు అక్షయ్, శివమ్‌ల పాల్గొని ప్రసంగించారు. ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించేందుకు హ్యాకథాన్‌తో కలిగే ఉపయోగాలు, విద్యార్థులకు వస్తున్న అవకాశాలను వారు తెలియజేశారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు నూతన ఆవిష్కరణలు చేసేందుకు ప్రోత్సాహం పొందుతారని, భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించాలని వైఎస్‌చైర్మన్ ప్రశాంత్‌రెడ్డి సూచించారు. ముగింపు కార్యక్రమంలో విజేతలకు బహుమతులను అందజేశారు. హ్యాకథాన్‌ను విజయవంతంగా నిర్వహించాన స్మార్ట్ బ్రిడ్జ్, నాస్‌కామ్, కళాశాల యాజమాన్యానికి విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## సమస్యలపై స్పందించి పరిష్కరించారు




మాజీ కౌన్సిలర్ రమాదేవి మహిపాల్‌గౌడ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ 2వ వార్డు మాజీ కౌన్సిలర్ కొమ్మగోని రమాదేవి మహిపాల్‌గౌడ్‌ను ఆదివారం సన్మానించారు. ఎన్ఎఫ్‌సీనగర్‌లోని ప్రేమహస్తం ప్రార్ధణ మందిరంలో దార్ల విజయ్ ఎలిజబెత్ ఆధ్వర్యంలో పదవీ కాలం పూర్తి చేసుకున్న రమాదేవి మహిపాల్‌గౌడ్‌ను శాలువాతో సన్మానించి కానుకలు అందజేశారు. గడిచిన ఐదేండ్లలో ఏ సమస్యను తెలియజేసినా వెంటనే స ్పందించి రమాదేవి పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారని వారు తెలిపారు. చర్చీ దగ్గర డ్రైనేజీ మ్యాన్‌హోల్ మరమ్మత్తు చేయించారని, నీటి పైపు లైను వేసి బీటీ రోడ్డు వేయించి ప్రజల ఇబ్బందులు తీర్చారని తెలిపారు. ఫాస్టర్ ప్రత్యేక ప్రార్ధణలు చేసి ఏసుక్రీస్తు ఆశీస్సులను మాజీ కౌన్సిలర్ రమాదేవి మహిపాల్‌గౌడ్‌కు అందించారు.

## మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి అధ్యక్షులుగా బుద్ది శ్రీనివాస్ ఎన్నిక..?

**బిజెపి ఎన్నికల రిటర్నింగ్ అధికారులు**
**జిల్లాల అధ్యక్ష పదవుల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సమాచారం**
**నేడో..రేపో అధికారికంగ వెల్లడించనున్న పార్టీ అధిష్టానం**

**శామీర్‌పేట, (మేడ్చల్ జిల్లా ప్రతినిధి), ఫిబ్రవరి 2, ప్రభాతవార్త**



.మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి అధ్యక్షులుగా బుద్ది శ్రీనివాస్ ఎన్నికైనట్లు సమాచారం అందటంతో బిజెపి శ్రేణులు స్వీట్స్ తినిపిస్తున్న దృశ్యం

మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి కమిటీ నూతన అధ్యక్షులుగా బుద్ది శ్రీనివాస్ (జగ్గంగూడ గ్రామ మాజీ ఉపసర్పంచు) ఎన్నిక దాదాపు పూర్తి జరిగినట్లు పార్టీ వర్గాల నుంచి విశ్వసనీయంగ తెలిసింది. రాష్ట్రంలోని పలు జిల్లాల బిజెపి అధ్యక్షుల ఎన్నికలు కసరత్తులు దాదాపు పూర్తి చేసినట్లు ఇక అధికారికంగ ప్రకటించాల్సి ఉందని సమాచారం. దీనిలో భాగంగ మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి నూతన అధ్యక్షులుగా బుద్ది శ్రీనివాస్ ఎన్నికను నేడో, రేపో ప్రకటించే అవకాశం ఉందని చెప్పవచ్చు. మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మండలంలోని జగ్గంగూడ-సంపన్ బోల్ గ్రామానికి చెందిన బుద్ది శ్రీనివాస్ బిజెపిలో పలు పదవులు నిర్వహించి పార్టీలో మంచి గుర్తింపు పొందారు. గతంలో ఉమ్మడి శామీర్‌పేట మండల బిజెపి అధ్యక్షులుగా, మేడ్చల్ నియోజకవర్గ కన్వీనర్‌గా, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా, ప్రస్తుతం బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యునిగా బుద్ది శ్రీనివాస్ పార్టీలో కొనసాగుతూ వస్తున్నారు. అదే విధంగ జగ్గంగూడ గ్రామపంచాయతీ ఉపసర్పంచుగా బుద్ది శ్రీనివాస్ ఐదేళ్ల పాటు కూడ పనిచేశారు. బిజెపి సంస్థాగతంగ మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలోనూ బుద్ది శ్రీనివాస్ మంచి గుర్తింపు సాధించి జిల్లా అధ్యక్షులుగా ఎన్నిక కావటం పార్టీ వర్గాల్లోనూ హర్షం వ్యక్తం అవుతుంది. బిసి సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఇచ్చినట్లు పార్టీ వర్గాల నుంచి స్పష్టం అవుతుంది. ఇప్పటి వరకు మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి అధ్యక్షులుగా పి.విక్రమ్‌రెడ్డి కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఇక జిల్లా బిజెపి అధ్యక్షులుగా పనిచేస్తున్న పి.విక్రమ్‌రెడ్డికి రాష్ట్ర స్థాయి కమిటీలో అవకాశం దక్కనున్నట్లు స్పష్టం అవుతుంది. శామీర్‌పేట ఉమ్మడి మండలానికి జిల్లా స్థాయిలో పార్టీ అధ్యక్ష పదవి బుద్ది శ్రీనివాస్‌కు దక్కుతుండటంతో పార్టీలో చర్చనీయాంశంగ మారిందని చెప్పవచ్చు. జిల్లాలో మరింత బిజెపి బలోపేతం కావటానికి ఆయనకు బిసి సామాజికవర్గం నుంచి అవకాశం కల్పించినట్లు చెప్పవచ్చు. ఈ విషయం తెలుసుకున్న బిజెపి శ్రేణులు బుద్ది శ్రీనివాస్‌ను కలిసి అభినందనలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేసి స్వీట్స్ తినిపించి పంచుకుని ఆయన జగ్గంగూడ-సంపన్‌బోల్ స్వగ్రామంలో బిజెపి నాయకులు పలువురు సంబరాలు జరుపుకున్నారు.

## అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత



పట్టుబడ్డ ఇసుక ట్రాక్టర్

**ధారూరు,ఫిబ్రవరి 02, ప్రభాతవార్త:** అక్రమంగా ట్రాక్టర్ లో ఇసుకను తరలిస్తుండగా అటవీ శాఖ అధికారులు పట్టుకున్నారు. ఎఫ్ఆర్ఓ రాజేందర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ధారూర్ రేంజ్ పరిధిలోని రాస్నాం బీట్ లో అటవి బీట్ అధికారి వీరబాబు, ఉమార్, ఆఫ్రిది గస్తీ నిర్వహిస్తున్నారు. అదే సమయంలో ఎలాంటి అనుమతులు లేకుండా అటవీ మార్గం నుంచి ఇసుక ట్రాక్టర్లు తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. ట్రాక్టర్లను వెంటనే సీజ్ చేసి అటవీశాఖ కార్యాలయానికి తరలించారు. ట్రాక్టర్లు దేవ నార్ గ్రామానికి చెందిన పాషా, నరేందర్ అని గుర్తించారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## వానరానికి అంత్యక్రియలు

**-మానవత్వం చాటుకున్న నాయికోటి కుటుంబ సభ్యులు**



వానరానికి అంత్యక్రియలు చేస్తున్న సాయప్ప, వెంకటప్ప

**దుద్యాల్,ఫిబ్రవరి 02, ప్రభాతవార్త:** వానరానికి అంత్యక్రియలు చేసి మానవత్వాన్ని చాటుకున్న సంఘటన మండల పరిధిలోని హస్నాబాద్ గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన నాయికోటి కుటుంబ సభ్యులైన సాయప్ప, వెంకటప్ప, శేఖర్, అరుణ్ ల పొలం గ్రామ శివారులో ఉంది. నిత్యం మాదిరిగానే ఆదివారం కూడా వారందరూ వారి వారి పొలాలకు వెళ్లారు. వారి పొలాలకు మధ్య భాగంలో పెద్ద చింత చెట్టు ఉంది. ఆ చెట్టు కింద మృతి చెంది న వానరంను చూసి చలించి పోయారు. విషయం తెలుసుకున్న పలువురు చనిపోయిన వానరంను చూసేందుకు క్యూ కట్టారు. నాయకోటి కుటుంబ సభ్యులు వెంటనే మనిషి చనిపోతే ఏ విధంగా అయితే అంత్యక్రియలు చేస్తారో అదే మాదిరిగా వానరానికి అంత్యక్రియలు చేశారు. ఇలా చేయడంతో వారిని గ్రామస్తులు ప్రసంశిస్తున్నారు.

## యాదవ సంఘం గ్రామ కమిటీ ఎన్నిక



**దుద్యాల్,ఫిబ్రవరి 02, ప్రభాతవార్త:** మండలంలోని ఆలేడ్ గ్రామంలో అఖిలభారత యాదవ మహాసభ సంఘం గ్రామ కమిటీని ఆదివారం మండల అధ్యక్షుడు కే.నర్సిములు యాదవ్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎ ్నకున్నారు. అధ్యక్షుడుగా శ్రీనివాస్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా ఆనంద్ యాదవ్, ఉపాధ్యక్షులుగా వెంకటేశ్ యాదవ్, ఆంజనేయులు యాదవ్, కోశాధికారిగా మల్లేష్ యాదవ్, కార్యదర్శులుగా రాములుయాదవ్,యాదయ్య యాదవ్,మోహన్ యాదవ్, ఇతర కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ముఖ్య అతిథిగా హాజరైన అఖిల భారత యాదవ మహాసభ సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు జింకల యాదయ్య యాదవ్ మాట్లాడుతూ, యాదవులు అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు పి.రాఘవేందర్ యాదవ్, ప్రభాకర్ యాదవ్, కిష్టప్ప యాదవ్, రాములు యాదవ్, మల్లప్పయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కరాటేలో చిన్నారి ప్రతిభ

**షాబాద్, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త:** షాబాద్ మండలం లక్ష్మారావు గూడ గ్రామానికి చెందిన మేకల విజయ్ కుమార్ మేకల ప్రభావతి దంపతుల కుమారుడు మేకల జ్ఞానతేజ కరటిలో చక్కని ప్రతిభను కనబరిచారు. గ్లోయింగ్ సోతకన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన 8వ అంతర్జాతీయ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో మేకల జ్ఞానతేజ గోల్డ్ మెడల్ సాధించినట్లు తల్లిదండ్రులు తెలిపారు. మొయినాబాద్ సుజాత పాఠశాలలో మూడవ తరగతి చదువుతున్న చిన్నారి జ్ఞానతేజ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్లు సియాన్, కె.సుధాకర్, మేకల శ్రీనివాసులు మేకల సరిత, తదితరులు పాల్గొన్నారు.